


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 14, డిసెంబర్ 2025 16 పేజీలు





# రెండో విడత పల్లె పోరుకు..
# సర్వం సిద్ధం

పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తిచేసిన అధికారులు, పోలింగ్ సజావుగా సాగేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు చేరుకుని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. సమస్యాత్మకంగా గుర్తించిన కేంద్రాల్లో అదనపు బలగాలను మోహరించారు.

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

హస్తం హవా కొనసాగుతుందా ?

ప్రతిపక్షాల పాచికలు ఫలించేనా ?

చాప కింద నీరుల ఓట్ల తీర్పు ఎలా ఉంటుంది

వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కోడ్ అమలుపై ప్రత్యేక నిఘా కొనసాగుతుండగా, అక్రమ నగదు, మద్యం తరలింపును అడ్డుకునేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.

**పోలింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి..**

వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేశారు. ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా బ్యాలట్ బాక్సులు, పోలింగ్ సామగ్రిని ముందే తనిఖీ చేశారు.







2లో...

# నేడే రెండో విడత పోలింగ్

జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్

మధ్యాహ్నం రెండు గంటల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం

హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 13, ప్రభాతవార్త**

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల



16లో...

## పోలింగ్ నిర్వహణ ప్రశాంతంగా జరగాలి

-జిల్లా కలెక్టర్ సత్య శారద

**నల్లబెల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

నేడు జరిగే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ఇటు అధికారులు అటు ఓటర్లు సహకరించి దిగ్విజయంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శనివారం 29 గ్రామ పంచాయతీలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రితో పాటు రూట్ మ్యాప్‌కు సంబంధించిన విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల

## శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ లక్ష్యం : జిల్లా ఎస్పి శబరీష్

16లో...

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రెండవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి**

**నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**

**ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**

**కామేపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేచ్ఛ,న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకో వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం రెండవ విడత గ్రామ పంచాయ తీల ఎన్నికల సందర్భంగా కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచ నలు చేస్తూ,నిబంధనల మేర కు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు,గందర గోళానికి తావులేకుండా సిబ్బం దికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీ లించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండా లని,పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నిక లసిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల ( కామేపల్లి,ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం) పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నా రు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైన దని,ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల కు వచ్చి,ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని,మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిం చరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీ రు,కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహా యక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యం.వి.మధుసూదన్, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి.శ్రీనివాసులు, తహసీల్దార్ సిహెచ్ సుధాకర్, యంపిడివో జి.రవీందర్, ఎస్ఐ పి.శ్రీకాంత్, ఎంఈఓ జి.వెంకట్, డాక్టర్ నెల్లూరి చందన, మండల పరిషత్ పర్యవేక్షకు లు తన్నీరు నరేందర్, మైలవరపు సాంబ శివరావు, అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రెండో విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**అడిషనల్ డీసీపీ అడ్మిన్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**
రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది విధివిధానాలపై నేలకొండపల్లిలోని ఫంక్షన్ హాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు సిఐలు పాల్గొన్నారు.

# నేడే రెండో విడత పోలింగ్

**మొదటి పేజీతరువాయి..**

మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**రెండో విడత ఎన్నికలకు సంబంధించిన వివరాలు**

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈనెల 14న( ఆదివారం రోజున) ఐదు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 ఉన్నారు. ఇందులో పురుషులు 62692, మహిళలు 65621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రా మ పంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో వార్డులు, సర్పంచ్ స్థానాలు కలిపి ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 ఉన్నాయి. ఒక గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 ఉండగా ఇందులో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248 కాగా పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు 1442 మంది ఉన్నారు. మొత్తం వార్డులు 694 ఉండగా ఇందులో ఏకగ్రీవమైన వార్డులు 120 ఉన్నాయి. పోలింగ్ జరిగే వార్డు స్థానాలు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658,ఓపివోలు 961(మొత్తం పిఓ, ఓపిఓలు 1619), 23మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



**కొత్తగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**
రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన తాగునీటి వసతి, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే పీ.ఓలు, ఓ.పీ.ఓలతో కూడిన పోలింగ్ బృందాలన్నీ హాజరయ్యారా లేదా అన్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది ప్రతి అధికారి జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత ఆర్.ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబంధిత పై అధికారులను సంప్రదించి పరిష్కారం పొందాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, శాంతి యుతంగా సాగేందుకు ప్రతి సిబ్బంది బాధ్య తాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# అనుబోస్ మహిళా కళాశాలకు అవార్డు

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**



ఉన్నత విద్య రంగంలో విశేష సేవలందిస్తున్న అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉమెన్స్ సంస్థకు ప్రతిష్టాత్మక "ఈటీ. టెక్ ఎక్స్ ఫ్యూచర్ రెడీ హయ్యర్ ఎడ్యుకేషన్ అవార్డు 2025ఖిఖి ను హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్ (హాల్4) హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ అవార్డును కళాశాల చైర్మన్ డాక్టర్ టి. భరత్ కృష్ణ కి ప్రదానం చేశారు. "ఫ్యూచర్ రెడీ క్యాంపుసెస్: ఇన్నోవేషన్, ఎంప్లోయబిలిటీ అండ్ గ్లోబల్ ఎంగేజ్మెంట్" అనే థీమ్తో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి కాంక్లేవ్లో, విద్యలో ఇన్నోవేషన్, విద్యార్థుల ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో అనుబోస్ ఇన్స్టిట్యూట్ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్య రంగానికి చెందిన ప్రముఖులు ఈ కాన్ క్లేవ్ పాల్గొని నూతన జాతీయ విద్యా విధానం , గ్లోబల్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రీ అకాడమియా అనుసంధానం వంటి అంశాలపై చర్చించారు. ఈ అవార్డు ద్వారా అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విమెన్స్) సంస్థ విద్యా రంగంలో సాధించిన ప్రగతి మరింత వెలుగులోకి వచ్చింది.

# చుంచుపల్లి మండలంలో నేడే పోలింగ్

## 17 పంచాయతీలకు,159 వార్డులకు ఎన్నికలు

**చుంచుపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**



మండలంలోని రెండవ దశ పంచాయతీ ఎన్నికలుఎన్నికల్లో భాగంగా చుంచుపల్లి మండలంలోఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలో 17 పంచాయతీలకు, 159 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 18 పంచాయతీల్లో విద్యానగర్ కాలనీ పంచాయితీ ఏకగ్రీవం కాగా 168 వార్డులో గాను తొమ్మిది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 17 పంచాయతీలకు 159 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి మండలంలో మొత్తం 35,563 ఓటర్లు ఉన్నారు. కొత్తగూడెం క్లబ్ నుండి మండలంలోని 17 పంచాయితీల సంబంధించిన పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది ఇప్పటికే చేరుకున్నారు. పోలింగ్ మెటీరియల్ వెంట తీసుకొని వెళ్లారు 30 పోలింగ్ ప్రాంతాల్లో నూట యాభై తొమ్మిది159 పోలింగ్ కేంద్రాల్లో పిఓలు 202 ,ఎంపీ ఓలు 302 మొత్తం 504 సిబ్బంది విధులు నిర్వహించనున్నారు ఆయా పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటు చేశారు ఆదివారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ జరగనున్నందున రెవెన్యూ అధికారులు ఎన్నికల అధికారులు బూత్ స్థాయిలో ఏజెంట్లు నియామకాన్ని కూడా పూర్తి చేశారు .కలెక్టర్ నుంచి వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నతో పోలింగ్సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచనున్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకుమధ్యాహ్నం ఒకటిన్నర పోలింగ్ ఉంది రెండు గంటల నుంచిబ్యాలెట్ బాక్సులు తెరిచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలుపెట్టి సాయంత్రం 5 గంటలకు గెలుపోవటములను తెలుపనున్నారు.



# నేడే సర్పంచ్ అభ్యర్థుల భవితవ్యం

## అందరి దృష్టి స్థానికం పైనే

## మిశ్రమ ఫలితాలు వస్తాయని అంచనా

## మొదటి దఫా ఫలితాలే

## పునరావృతం అవుతాయా?

**కొత్తగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో విడత 7 మండలాల్లో ఆదివారం ఉదయం పోలింగ్ జరగనుంది అయితే అందరి దృష్టి ఎన్నికల ఫలితాలపై కేంద్రీకృతమైనట్లు తెలుస్తోంది ఏ పార్టీ గెలుస్తుంది ఏ పార్టీ ఓటమి చదివి చూస్తుంది ప్రజలు తీర్పు ఎటువైపు ఉండనుంది అనే విషయాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి మొదటి జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రతిపక్షాలు గట్టి పోటీ చేసినట్టు తెలుస్తోంది కొన్ని మెడలో అయితే ఐదు పది ఓట్ల తేడాతోనే అభ్యర్థులు గెలుపు ఓటములు నిర్ణయించబడ్డాయి ఎన్నికల్లో మిస్టర్ ఫలితాలు వస్తాయా లేక అధికార పార్టీకి మరల అవకాశం కల్పిస్తారా అనే అంశాలు వెల్లడి కానున్నాయి

**నోటుకు ఓటు పడనుందా**

పంచాయతీ ఎన్నికల్లో శనివారం అర్ధరాత్రి నుంచి బరిలో ఉండే అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు ఇచ్చి దా పార్టీకి ఓట్లు వేయాలని కోరినట్లు తెలుస్తోంది అయితే నోట్లు తీసుకున్న ఓటర్లు ఆ నోటి ఇచ్చిన వాళ్ళకి ఓటు వేస్తారా లేక తమకు నచ్చిన వారికి ఓటు వేసి గెలిపిస్తారా అనే విషయం మరికొద్ది క్షణాలు తెలియనుంది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు పోలింగ్ ఆ తర్వాత కౌంటింగ్ తర్వాత ఫలితాలు వెల్లడిగా ఉండడంతో అభ్యర్థులతో పాటు రాజకీయ నాయకులు స్థానిక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**మొదటి దశ ఫలితాలే మరల పునరావృతమా?**

పంచాయతీ ఎన్నికల నిర్వహణ భాగంగా మొదటి దశ జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రతిపక్షాలు గట్టి పోటీ అయితే ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోండి ఇవే ఫలితాలు రెండో విడుదల జరిగే ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతాయి అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు తుంచిపల్లి పాల్వంచ మండలాల్లో ఆదివారం పోలింగ్ జరగనుంది అయితే స్థానికంగా సిపిఐ నుంచి ఎమ్మెల్యే కూలిపోయిన సాంబశివరావు ఉండగా ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తారా లేక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారా అనే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# కాకర్లలో పంచాయతీ రాజకీయం గరం..గరం ..

## పంచాయితీ పోరులో కాంగ్రెస్ త్రిముఖం ..

## బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ సపోర్ట్.. నువ్వా,

## నేనా అంటూ అభ్యర్థుల ప్రచారం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 13:**




మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ కాకర్ల గ్రామం. ఈ గ్రామ పంచాయతీలో కాకర్లతో పాటు దుబ్బతండా రెండు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. కాకర్ల గ్రామపంచాయతీలో మొత్తం 2357 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాటి నుంచి కాకర్ల పల్లె రాజకీయం గరంగరంగా మారుతూ వస్తోంది. స్థానిక ఎన్నికలు కావడంతో రాజకీయ పార్టీల మద్దతుతోనే అభ్యర్థులు బరిలో ఉంటారు. కానీ పార్టీ గుర్తులు లేకపోయినా అభ్యర్థుల ఎంపిక మాత్రం రాజకీయ పార్టీలదే ఫైనల్ అవుతోంది. ఈ సమీకరణలతోనే కాకర్ల గ్రామపంచాయతీలో కూడా అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ వామపక్షాలైన సిపిఎం, సిపిఐ పార్టీలు ఒకదానికొకటి కొద్దో గొప్పో తేడాతో బలంగానే ఉన్నాయి. కాకర్ల గ్రామపంచాయతీని ఏకగ్రీవం చేసేందుకు పార్టీల ప్రముఖులు, గ్రామ పెద్దలు రెండు మూడు రోజులపాటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమాలోచనలు జరిపారు. కానీ ఏకగ్రీవానికి కార్యరూపం దాల్చలేదు. చివరకు ఎన్నికల బరిలో నిలిచేందుకే రాజకీయ పార్టీలు మొగ్గు చూపాయి. నామినేషన్ల దాఖలు సమయం నాటికి గ్రామంలో ఉన్న రాజకీయ పార్టీల పొత్తులు, అభ్యర్థుల ఎంపిక విషయం పార్టీల రంగులను కూడా మార్చేశాయి. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అభ్యర్థుల తుది జాబితా వెల్లడితో రాజకీయ సమీకరణలు, పొత్తులు తేటతెల్లమయ్యాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన రాజకీయ వర్గాలు సర్పంచ్ తో పాటు వార్డులకు విడివిడిగా మూడు ప్యానెల్స్ పోరుకు నిలిపాయి. గ్రామంలో ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కాకర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానంతో పాటు పాలకమండలిని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు పానెల్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికల ప్రచార సమయం ముగింపు వేళతోపాటు పోలింగ్ తేదీకి మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఆయా పార్టీల కూటములు ప్రచార వేగాన్ని మరింత పెంచాయి. గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తూ నువ్వా, నేనా అంటూ రాజకీయ సత్తా చాటేందుకు పార్టీలు ఎత్తుగడలు సంధిస్తున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నాయి. చలిని సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు తమ అభ్యర్థులతో కలిసి నాయకులు ఇంటింటి ప్రచారాలను ముమ్మరంగా చేస్తున్నారు. కాకర్ల గ్రామంలో పంచాయతీ ఎన్నికల సమరం చివరకు కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థుల మధ్యనే పోటీ సాగుతున్న వాతావరణంగా కనిపిస్తుంది. ఈ మూడు ప్యానెల్స్ కు బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు తెలుపుతూ వారి అనుకూల అభ్యర్థుల గెలుపు కోసం శ్రమిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయింపు జరగడంతో దుబ్బతండా ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు అభ్యర్థులను పోటీలో నిలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పాలక మండలిని కైవసం చేసుకునేందుకు రాజకీయ ఆధిపత్యం కోసం పార్టీలు ప్రత్యేక దృష్టి సారించడంతో గ్రామంలో ఎక్కడ చూసినా రాజకీయ సందడి నెలకొంది.

# ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సును జయప్రదం చెయ్యండి

## ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే. గోపికృష్ణ

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**




ఈ నెల 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) రాష్ట్ర ఐదవ సదస్సును జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ జే గోపికృష్ణ కోరారు. శనివారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ కోట్స్ ఫర్ బ్లూ రెవల్యూషన్ న్యాయవాదుల హక్కులు, సమస్యలు, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, సామాజిక, ఆర్థిక సమస్యలపై నిరంతర పోరాటం చేయడమే కాకుండా, ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల న్యాయవాదులను విద్య ద్వారా మాత్రమే విముక్తి చేయాలనే లక్ష్యంతో 365 రోజులు ఆన్లైన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ (జేసీజే),అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఏపిపి) తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు నిరంతరంగా అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పీ.ఏ నిలుస్తోందని అన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే,బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆధారంగా చేసుకొని, సమానత్వం, న్యాయం,సామాజిక చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని న్యాయవాదుల మధ్య అవగాహన పెంచుతూ,వృత్తిలో వెనుకబడిన వర్గాలకు దిశానిర్దేశం చేసే ఈ రాష్ట్ర మహాసభను అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ సభ్యులు భానుప్రియ,యెర్రా కామేష్,సాధిక్ పాషా,అంబటి రమేష్,మారపాక రమేష్, వడ్లకుండ హరి తదితరులు పాల్గొన్నారు.




# విద్యా ప్రమాణాలకు నిలువుటద్దంగా వివేకానంద పాఠశాల

**-గత మూడు దశాబ్దాల సేవకు ప్రత్యేక గుర్తింపు..**

**-ట్రస్మా ఆధ్వర్యంలో అవార్డు స్వీకరించిన కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు**

**కాటారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

ఇటీవల హైదరాబాద్‌లో హైటెక్స్‌లో జరిగిన 11, 12, 13 2025-26 సాంకేతిక విద్యకు సంబంధించిన(ఎలక్ట్రానిక్-టెక్నాలజీ) రంగంలో విద్యారులను తీర్చిదిద్దడంలో యువ విద్యార్థులను ప్రేరేపిస్తూ ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నందున 'బ్రెయిన్ ఫీడ్' వారి ఆధ్వర్యంలో కాటారంలోని వివేకానంద ఉన్నత పాఠశాల ఇ/ఎం కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర (ప్రైవేటు పాఠశాలల (ట్రస్మా) అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, జనరల్ సెక్రటరీ వడిపెల్లి వెంకటేశ్వర్లు చేతుల



మీదుగా "స్కూల్ ఎక్సలెంట్ అవార్డు (ప్రధానోత్సవం) జరిగింది. వివేకానంద పాఠశాల 1993లో ప్రారంభమై గత మూడు దశాబ్దాలకు పైగా మారుమూల ప్రాంత విద్యార్థులను ప్రోత్సహిస్తు జాల నిర్మాణంలో గొప్ప ఆలోచనలతో ప్రేరణ, స్ఫూర్తిని అందజ్ఞానసముపార్జనే ధ్యేయంగా అంకిత భావంలో విద్యార్థుల భవిష్యత్తుకు విలువలతో కూడిన వర్గ, ఆదర్శవంతమైన విధానానికి, నైపుణ్యాలకు, అభ్యసన సామర్థ్యాలను, నిబద్ధతో కూడిన, ఉన్నత ప్రమాణాలకు గీటురాలుగా విద్యార్థులు మంచిగా ఎదిగేలా అహర్నిషలు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల తోడ్పాటుతో భారతదేశంలోనే పేరెన్నిక గన్న విద్యా సంస్థలతో 'వివేకానంద పాఠశాల' గారెపల్లి కరస్పాండెట్ వలుస వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యయురాలు వలుస వందనల కృషికి అభినందనలు తెలియజేశారు. ఎక్సలెంట్ అవార్డుకు అందజేస్తున్నట్లు 'బ్రెయిన్ ఫీడ్ ఛీఫ్ ఎడిటర్' కెవి బ్రహ్మంను ప్రకటించినట్లు పేర్కొన్నారు. అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇది మా కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నామని ఎక్సలెంట్ అవార్డు వల్ల మాపై మరింత బాధ్యత పెరిగిందని, అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

## ఓసిపీ టులో వార్షిక భద్రత పక్షోత్సవాలు

**భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



భూపాలపల్లి పరిధిలోని కేటీకే ఓసిపి 02 లో 56 వ వార్షిక భద్రత పక్షోత్స వాలు ఎంతో అంగరంగ వైభవంగా ఉత్సాహంగా ప్రారంభించారు . భద్రతా అవగాహన పెంపొందించడం, ప్రమాదాలు నివారించడం, ఎస్ఓపి లను కచ్చితంగా అమలు చేయించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాలు వివరించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ....రక్షణ తో కూడిన ఉత్పత్తి అభివృద్ధికి కీలకం. ప్రతి ఉద్యోగి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలి" అని సూచించారు. "ప్రాంతీయ ఉత్పత్తి, భద్రత రెండూ సమానమైన ప్రాధాన్యత కలిగిన అంశాలు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉద్యోగుల్లో భద్రతా చైతన్యం పెరుగుతోంది" అన్నారు. రక్షణ కమిటీ కన్వీనర్ జి. వెంకటరమణ మాట్లాడుతూ "కాంట్రాక్ట్ మరియు కంపెనీ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, భద్రతా సంస్కృతిని మరింత బలోపేతం చేయాల్సి న అవసరం ఉంది. అన్ని ప్రాంతాల్లో సాగుతున్న సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని వివరించారు. సేఫ్టీ ప్రతిజ్ఞ స్వీకారం, ఫస్ట్-ఎయిడ్ శిక్షణ, అగ్ని మాపక పరికరాల ప్రదర్శన, మైన్ రేస్క్యూ డెమో, సేఫ్టీ ఆడిట్లు, స్పాట్ ఇన్స్పెక్షన్లు, హౌస్‌కీపింగ్ డ్రైవ్‌లు కళాకారులచే సేఫ్టీ పెలెట్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, ప్రాజెక్ట్ మేనేజర్ రమాకాంత్ , ఇతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. యూనియన్ నాయకులు రమేష్ , మధుకర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యానికేతన్ స్కూల్‌కు ఎక్సలెన్స్ అవార్డు

**-అవార్డును అందజేసిన ట్రస్మా రాష్ట్ర నాయకులు**

**-హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ వెంకటేష్ గౌడ్, ప్రిన్సిపాల్ సుజారాణి**

**కాటారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని విద్యానికేతన్ హైస్కూల్‌కు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ట్రస్మా ఆధ్వర్యంలో ఇటి టెక్ ఎక్స్, బ్రెయిన్ ఫీడ్ సంస్థ శనివారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ బుర్ర వెంకటేష్ గౌడ్ అవార్డును అందుకున్నారు. ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రావులు అవార్డును అందజేశారు. గత 18 ఏళ్లుగా అందిస్తున్న విద్యా సేవలకు గాను స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు అందజేశారు. అవార్డు అందుకోవడం పట్ల కరస్పాండెంట్ వెంకటేష్ గౌడ్, ప్రిన్సిపాల్ సుజారాణి, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న 'బ్రెయిన్ ఫీడ్'

**-అవార్డు అందుకున్న రైజింగ్ స్టార్ కరస్పాండెంట్ మంజులా రెడ్డి**

**మహదేవపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



హైదరాబాద్‌లో ఈటెక్ ఎక్స్ ఆధ్వర్యంలో ట్రస్మా గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి నడిపెల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా స్కూల్ ఎక్సలెంట్ 2025-26 అవార్డును అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మంజులా రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తుకు విలువలతో కూడిన ఆదర్శవంతమైన విధానానికి, నైపుణ్యాలకు, అభ్యాసన సామర్థ్యాల దిశగా ప్రయాణం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్మా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డును అందుకున్న పుల్ల ప్రతాప్

**చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



చిట్యాల మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది, కళాకారుడు పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డును శనివారం అందుకు న్నారు. రాష్ట్ర రాజధాని ఢిల్లీలోని పంచశీల ఆశ్రమంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు ఎస్పీ సుమనాక్షర్, భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ మను, చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ప్రతాప్ అంబేద్కర్ యువజన సంఘం లో సుదీర్ఘ కాలం పాటు పనిచేస్తూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, కళాకారుడిగా అనేక సేవలు అందజేసినట్లు చెప్పారు. ఆయన సేవలను గుర్తించి అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డును అందించడం జరిగిందని ముఖ్య అతిథులు తెలిపారు. తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ప్రతాప్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్**

**-సమస్యాత్మక గ్రామాల సందర్శన**

**చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ హెచ్చరించారు. చిట్యాల మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం జరుగుతాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ శనివారం మండలంలో పర్యటించారు. సమస్యాత్మక గ్రామాలైన చింతకుంట రామయ్యపల్లి, నైన్ పాక, జూకల్, చిట్యాల గ్రామాలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ మాట్లాడుతూ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, ఓటర్లు సహకరించాలని అన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలని, ఎందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామస్తులంతా ఎన్నికలను పండగ వాతావరణం లో జరుపుకోవాలని తెలిపారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఇలాంటి సంబరాలు జరుపరాదని పేర్కొన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున క్షణికా విషయానికి లోనై గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా కేసులు నమోదైతే జీవితకాలం భరించాల్సి న పరిస్థితులు గోచరిస్తాయని హితవు పలికారు. అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని అన్నారు. ఎస్పీ వెంట సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్‌లు ఉన్నారు.

## విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

**చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

చిట్యాల మండల గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇందుకోసం పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల ఇంచార్జి డి.ఎస్.పి నారాయణ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా డి.ఎస్.పి నారాయణ నాయక్ హాజరై మాట్లాడారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎ లాంటి అవాంఛనీయను ఘటనలు పోటు చేసుకోకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ చిట్యాల మండలం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి 200 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది పాటించవలసిన నియమ నిబంధనలను వివరించారు. ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును ఓటర్లు నిర్భయంగా వినియోగించుకునేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సిఐ మల్లేష్ చూడాలని అన్నారు. ఎస్సైలు శ్రావణ్ కుమార్, రమేష్, అశోక్ ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

నల్లబెల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని నర్సంపేట ఏసిపి రఘుపతి రెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారము నల్లబెల్లి మండల కేంద్రంలో శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సమాజంలో ఓటు అనే ఆయుధం సమాజ మార్పుకు చిహ్నంగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అందుకోసం ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఒత్తిళ్లకు లోను కాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఓటర్లు సంబంధిత ఎన్నికల అధికారులతోపాటు వివిధ శాఖల అధికారులకు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి వ్యక్తి తప్పనిసరిగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. శాంతి భద్రతలకు ప్రజలకు ఆటంకం కలిగించే ఎలాంటి వ్యక్తులపై అయినా చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోక తప్పదు అన్నారు. ఇది గమనించి రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలన్నారు. ఎన్నికల సంఘం సూచించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. వీరి వెంట గ్రామీణ సిఐ సాయి రమణ. స్థానిక ఎస్సై వి గోవర్ధన్, నర్సంపేట డివిజన్ పోలీస్టేషన్లోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఆయా కంపెనీల పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలతో మోసం చేసే అలవాటు లేదు

**-శంకరాంపల్లి 10వ వార్డు అభ్యర్థి పాడి రాజయ్య**

**-ఎన్నికల ప్రచారంలో 'గ్యాస్ స్టవ్' ముందు వరుసలో...**

**-మద్దతు పలికి ఆశీర్వదీస్తున్న 10వ వార్డు ప్రజలు..**

కాటారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



హామీలతో మోసం చేసే అలవాటు లేదని శంకరాంపల్లి 10వ వార్డు అభ్యర్థి పాడి రాజయ్య ఓటర్లకు సూచించారు. శంకరాంపల్లి 10వ వార్డు అభ్యర్థిగా పాడి రాజయ్య అనే నేను మీ ముందుకు వస్తున్నానని, మీ యొక్క అమూల్యమైన ఓటు 'గ్యాస్ స్టవ్'కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను శనివారం అభ్యర్థించారు. తమపై నమ్మకంతో మద్దతు పలుకుతున్న నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పాడి రాజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు అభివృద్ధి కోసం తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తమ కుటుంబం పాటుపడటానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వార్డులో పేరుకుపోయిన అపష్కృత సమస్యలను ఎజెండగా తీసుకొని పూర్తి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో 'గ్యాస్ స్టవ్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేడు రెండవ విడుత పంచాయతీ ఎన్నికలు

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో నేడు ఏడు మండలాల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లాలోని బయ్యారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, గార్ల, నర్సింహులపేట, పెద్దవంగర, తొర్రూరు మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏడు మండలాల్లో 158సర్పంచ్ స్థానాలకు గాను 15స్థానాలు ఏకగ్రీవం కాగా, 143స్థానాల్లో ఎన్నికలు జరుగనుండగా 475మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా 1360వార్డు స్థానాలకు గాను 251ఏకగ్రీవం కాగా, 3నో వాలిడ్ నామినేషన్, 1106స్థానాల్లో 2858మంది వార్డు సభ్యులో పోటీలో ఉన్నారు. రెండవ విడతలో మొత్తం 1,99,325ఓటర్లు 1106 పోలింగ్ కేంద్రాల్లో ఓటును వినియోగించుకోనున్నారు. ఏడుగురు ప్రత్యేక అధికారులు, 14మంది జోనల్ అధికారులు, 65మంది రూట్ అధికారులు, ఏఆర్ఓ-1 నలుగురు, ఆర్.ఓ-2 190మంది, పి.ఓలు 1632మంది, ఓపిఓలు 2048మంది, 37మంది వెబ్‌క్యాస్టింగ్ వారు విధులు నిర్వహించనున్నారు.

## జగిత్యాల నియోజకవర్గం పాస్టర్స్ కార్యవర్గం ఎన్నిక జగిత్యాల

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

నియోజకవర్గం పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ జీవరత్నం ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఇటీవలే జిల్లా కార్యవర్గం నూతనంగా ఏర్పడిందని అందులో భాగంగా నియోజకవర్గంలో కొన్ని పోస్టులకు నూతన కార్యవర్గంను ఎన్నుకొని భర్తీ చేయాల్సి వచ్చింది పేర్కొన్నారు. అందులో జగిత్యాల నియోజకవర్గం పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెవరెండ్ అజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రభుచరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సెక్రటరీ అపోస్తులు సిల్వన్, నియోజకవర్గం సెక్రటరీ పాస్టర్ కాలేబు, ట్రెజరర్ పాస్టర్ సంతోష్ తోపాటు నియోజకవర్గంలోని పాస్టర్స్ పాల్గొన్నారు...

## పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

గీసుగొండ ప్రభాతవార్త.



వరంగల్ జిల్లాలోని గీసుకొండ, సంగెం, దుగ్గొండి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలల్లోని నల్లబెల్లి "సుమంగళి ఫంక్షన్ హాల్ "లో ఏర్పాటుచేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలను పరిశీలించారు. అందులో భాగంగానే ఓపిఓ లకు పిఓ లకు ఎలక్షన్ డ్యూటీ పడ్డటువంటి ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఎన్నికల అధికారి కలెక్టర్ తగినటువంటి సూచనలు ఇచ్చారు .ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ సామాగ్రి చెక్ లిస్ట్ ప్రకారం సరిగా ఉన్నాయా లేవా చెక్ చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జోనల్ అధికారులకు ,రూట్ అధికారులకు తెలియజేయాలి .ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలను అనుసరించి ఎలక్షన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు .ఎలాంటి అవకతవకలు జరగకుండా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు .ఈ కార్యక్రమంలో "అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి" సీఈవో రామ్ రెడ్డి, ఎంపీడీవో, ఎమ్మార్వో, తదితర మండల అధికారులు ,పోలింగ్ నిర్వహించే సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో ఆదివారం జరిగేరెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్ తెలిపారు. శనివారం రోజున జగిత్యాల అర్బన్ మండలంలో ఆదివారం జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారుఈ పర్యటనలో జిల్లా నోడల్ అధికారులు పి. నరేష్, ఎమ్మార్వో, ఎంపిడివో, ఎస్సై, ఎంపివో, జోనల్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెలుసుకొని మాట్లాడాలి

**మెడికల్ కళాశాల భవనానికి 40 కోట్లు నిధులు మంజూరు**

**కోరుట్ల లో వంద పడకలుగ నిర్మించుకో**

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ నా వెంట వస్తే నిధులు ఇప్పిస్తా**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మెడికల్ కళాశాలకు 40కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ తెలుసుకొని మాట్లాడాలని జగిత్యాల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల లో అతి పురాతనమైన మున్సిపాలిటీ జగిత్యాల బల్దియా అని 1978, 1988 వరకు జగిత్యాల ఎంతో సుభిక్షంగా ఉన్నది అన్నారురాజకీయాల్లోకి నేను వచ్చిన తర్వాత అప్పటి సీఎం ను కోరడంతో జగిత్యాల కు మెడికల్ కాలేజీ మంజూరు చేశారు. రాష్ట్రం లో ఆరు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే జగిత్యాల పేరు ఉండేందుకు కృషి చేశా అన్నారు. రాష్ట్రములో మొదటి అనుమతి జగిత్యాల మెడికల్ కళాశాలకు వచ్చింది అన్నారు నాకున్న అనుభవం తో హెల్త్ సెక్రటరీ తో మాట్లాడి వసతులు, బోధన సిబ్బంది నీ విద్యార్థుల మేలు కోసం కల్పించాను. మెడికల్ కాలేజీ ఆస్పత్రి సంపూర్ణంగా కావాలంటే రూ. 500 కోట్లు కావాలి..కాలేజీ బిల్డింగ్ కోసం రూ. 119 కోట్ల తో పనులు మొదలు పెట్టాం అన్నారు 2023 వరకు రూ. 60 కోట్ల తో కాంట్రాక్టర్ పనులు చేస్తే అప్పటి ప్రభుత్వం రూ. 14.70 కోట్ల నిధులు మాత్రమే వచ్చాయి అన్నారు నిధులు మంజూరు లేక ఇబ్బందులు అయ్యాయి..కాంట్రాక్టర్ పనులు విడిచి పారిపోయే పరిస్థితి వచ్చింది అన్నారు అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తే మెడికల్ కాలేజీ పూర్తి అయిన పనుల కోసం రూ. 40 కోట్లు మంజూరు చేశారు అన్నారు మెడికల్ కళాశాల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. మెడికల్ స్టూడెంట్స్ ఫైనల్ ఇయర్ కు వచ్చే లోపు హాస్పిటల్ పూర్తి కావాలి అన్నారు230 పడకల నూతన హాస్పిటల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేయడం హర్షణీయం. అన్నారుకోరుట్ల లో ఉన్న ఆస్పత్రుల్లో వసతులు లేక జగిత్యాల ఆస్పత్రికి వస్తున్నారు అన్నారుకోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ముందు 30 పడకల ఆస్పత్రి బాగు చేసుకోవాలి.. రోగులకు వసతులు కల్పించాలని కోరుట్ల 100 పడకల ఆసుపత్రి చేయడానికి కృషి చేయాలని పేర్కొన్నారుకోరుట్ల లో ముందు 100 పడకల ఆస్పత్రి తీసుకురా.. మెట్ పల్లి ఆస్పత్రి మరమ్మత్తులు చేపట్టు అని అన్నారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన.







**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రెండవ విడతలో ఆదివారం నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,మండల ప్రత్యేక అధికారులు,ఎంపిడిఓలు, తహసీల్దార్లు,ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ లను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 13** శనివారం సాయంత్రం ఆమె ఆదివారం నిర్వహించనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ల పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను నిర్వ హించాలని, ప్రతి 200 ఓట్లకు ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయాలని, ఇందుకు గాను తక్షణమే కౌంటింగ్ కోసం ఒక పెద్ద రూమును ఎంపిక చేయాలని ,ఇందుకు సంబంధించిన లే అవుట్ ను తక్షణమే తయారు చేసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని,అవసరమైతే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎక్కడైనా రీ కౌంటింగ్ సమస్య వస్తే కౌంటింగ్ పూర్తయిన 15 నిమిషాలలో రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాల్సి ఉంటుందని , రీకౌంటింగ్ నిర్వహించాల, వద్ద అన్నది పూర్తిగా స్టేజ్2 ఆర్ఓపై ఆధారపడి ఉంటుం దని, రీ కౌంటింగ్ కు వచ్చిన పిర్యాదుకు స్టేజ్ 2 ఆర్ ఓ రీ కౌంటింగ్ కు సమ్మతిస్తున్నది లేదా తిరస్కరిస్తున్న విషయాన్ని రాత పూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించాలని, ఫలితాలు ప్రకటనలో జాప్యం చేయవద్దన్నారు. కౌంటింగ్ సమయంలో టేబుల్ కు టేబుల్ కు మధ్య అట్ట పెట్టే అడ్డుగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పోలైన బ్యాలెట్ పత్రాల పూర్తి బాధ్యత స్టేజ్ టు ఆర్ ఓదేనని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సీల్ చేసి బుట్టలో కట్టి ఉంచాలన్నారు. పోలైన ఓట్లు, వినియోగించని బ్యాలెట్లు అన్నింటిని ఎస్కార్ట్ తో ఎం పి డి ఓ లు ఎస్ టి ఓ లో జమ చేయాలన్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్లో. మెటీరియల్ ట్యాలీ అయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపీడీవోలపై ఉందని అన్నారు. పోలింగ్ ను సైతం సవ్యంగా నిర్వహించేలా చూడాలని, పోలింగ్ కేంద్రాలలో పురుష ఓటర్లకు, మహిళ ఓటర్లకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఓట్లు వేసేటప్పుడు ముగ్గురు మాత్రమే లోపల ఉండేలా చూసుకోవాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీల వద్ద కాకుండా హాల్ మధ్యలో ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, స్టేజ్ 2 ఆర్వోలు ,ఎంపీడీవోలు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఫ్రెండ్లీ మ్యాచ్ పోస్టర్ ఆవిష్కరణ

**నల్గొండ టౌన్ డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్పీఎల్6 క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా క్రీడాకారులను ఉత్సా హ పరిచేందుకు ఈనెల 17న మధ్యాహ్నం 3 గంటలకు నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాజీ మున్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జట్లు(జిఎంఆర్11బిఎస్సా ర్11) మధ్య జరిగే ఫ్రెండ్లీ మ్యాచ్ కు సంబంధించి నల్లగొండ మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ గారు ఈరోజు ఎన్జీ కళాశాలలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్లు మందడి శ్రీనివాసరెడ్డి, జూలకంటి శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బొజ్జ శంకర్, బుర్రి యాదయ్య, సమద్, ముషంపల్లి ఉపసర్పంచ్ బీరం కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, గుమ్మల నాగిరెడ్డి, చింతపల్లి గోపాల్, పాదం అనిల్,యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, దాసరి విజయ్, రంజిత్,పెరిక అంజయ్య, ఆర్గనైజర్స్ బోనగిరి ప్రభాకర్, పాలకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

ఊజ్జిని కిషన్ రావు



**చింతపల్లి డిశంబర్ 13ప్రభాత వార్త :** ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తాను ఎల్లవేళ అందరికీ అండగా ఉండి గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉజ్జిని కిషన్ రావు పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని తిర్మలాపూరం గ్రామంలో ఇంటింటా ముమ్మర ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. నిరంతరం మీ వెంటే ఉండేవాడిని మీలో నన్ను ఒకడిగా గుర్తించి గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి చింతపల్లి మండలం లోని ఉత్తమ గ్రామ పంచాయతీగా ప్రజల ముందు ఉంచుదాం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు గ్రామంలో ఉన్న సమస్యలను పరిస్కారం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఒకసారి సర్పంచిగా అవకాశం ఇస్తే తీర్మలాపురం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. తమకు ఓటర్ల మద్దతు మెండుగా ఉందని భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రేగట్టే

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడతలు నిర్వహించిన ఎన్నికల్లో నార్కెట్పల్లి మండలంలో కొండపాకగూడెం లో విజయం సాధించిన సర్పంచ్ దాసరి వెంకన్న,ఉప్ప సర్పంచ్ మేక వెంకట్ రెడ్డి లను శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు నల్లగొండ గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడులో టాస్ తో వరించిన విజయం



**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** అదృష్టమంటే ఈయనదే. చిట్యాల మండలంలో తొలివిడత పంచాయతీ ఎన్నికల్లో పదమూడో వార్డుమెంబర్ అభ్యర్థిని డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, నేర్లకంటి నరసింహారెడ్డి బరిలో నిలిచారు. పోలైన ఓట్లతో పాటు రెండు పోస్టల్ బ్యాలెట్ లు కలిపి ఇద్దరికి సమానంగా 148 ఓట్లు రావడంతో రెండు సార్లు లెక్కించారు. చివరకు ఎన్నికల అధికారులు వారి పేర్ల మీద ఐదేసి చీటీలు రాసి బాక్సులో వేశారు. ఎవరి పేరు వస్తుందోనని అందరూ కొద్దిసేపు ఉత్కంఠగా ఎదురుచూశారు. ఒక చీటీ తీయడంతో భారాస మద్దతుదారుడు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి పేరు వచ్చింది. దీంతో ఆయనే గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. లక్కీ వార్డు మెంబర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అని గ్రామస్థులు చర్చించుకున్నారు.

# బిఆర్ఎస్ నాయకుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఎస్కె ఖుర్బాన్ అలీ.

మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.

ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటమిని జీర్ణించుకోలేక శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. కమలాపురం గ్రామం లోని అంబేద్కర్ సెంటర్ లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బీర్టియూ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎస్.కె ఖుర్బాన్ అలీ మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపోటములు సహజమని ఓటమిని తట్టుకోలేక అక్కడ జరిగిన ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ గెలవడం కోసం క్రియా శీలకంగా పని చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గం రమణయ్య పై దాడి చేసి గాయపరచడం,కొండపర్తి గ్రామంలో ఇర్పా సీతారాం ఇంట్లో మహిళ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని తివ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీపై కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి కొట్టే ప్రవలిక బిఆర్ఎస్ పార్టీ సర్పంచిగా గెలవగానే వాళ్లకు సంబంధించిన గడ్డివామని తగలబెట్టారు ఆ వేడిని భరించలేక దూడలు రెండు చనిపోయినయి ఇంతటి దుర్మార్గ మైన చర్యలను మంత్రి సీతక్క అనుచరులు చేయడం అనేది దారుణ మని ఇలాంటి సంఘటనలు జరగడంతో గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకుల కుటుంబాలు మరియు మహిళలు భయాందోళనలకు గురవు తున్నారని మంత్రి సీతక్క ఈ దాడి విషయంపై సమాధానం చెప్పాలని



వాడు డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను మందలించాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఈదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, పప్పోజు సత్యనారాయణ చారి, గుడిసేవ నాగేశ్వరరావు, భూక్యా రాజేష్,మంగపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, పార్టీ సీనియర్ నాయకురాలు కాటూరి సుగుణ, ఉపాధ్యక్షురాళ్లు దేవనపల్లి అనురాధ, పంపాన పార్వతి,గ్రామ యూత్ కమిటీ అధ్యక్షులు ఎల్లంకి రాజేష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్, గ్రామ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కమిటీ సభ్యులు తుక్కాని లక్ష్మి, అంజమ్మ, జాన్సీ,తుక్కాని స్వరూప,రాణి,సామ్రాజ్యం,పార్టీ నాయకులు దోమల నర్సయ్య, గంగుల శ్రీనివాస్, జెట్టి లక్ష్మి,పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

కాకులమర్రి లక్ష్మణ్ బాబు, శ్రీలత.



**మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.** ములుగు జిల్లాలో సబ్ డివిజన్ ఏటూరునాగారం సర్పంచ్ గా అద్భుత విజయం సాధించిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, సతీమణి శ్రీలతని కమలాపురం బిఆర్ ఎస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిచిన తర్వాత తమకు ఇంకా భాద్యత పెరిగిందని వారు అన్నారు. ములుగు జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఏటూరునాగారం లో ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఏటూరునాగారం సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి అద్భుతమైన విజయాన్ని సాధించిన ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సతీమణి శ్రీలతను కమలాపురం విచ్చేసిన సందర్బంగా వారిరువురిని అంబేద్కర్ సెంటర్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, వలీబాబా, బి ఆర్ టి యు ములుగు జిల్లా అధ్యక్షులు ఎస్కె కుర్బాన్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధం శెట్టి లక్ష్మణ్ రావు, మంగపేట మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య,పార్టీ సీనియర్ నాయకులు, ఈదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, తాడూరి రఘు, పప్పోజు సత్యనారాయణ చారి, గుడిసేవ నాగేశ్వరరావు, భూక్యా రాజేష్,మంగపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి,పార్టీ సీనియర్ నాయకురాలు కాటూరి సుగుణ, ఉపాధ్యక్షురాళ్లు దేవనపల్లి అనురాధ, పంపాన పార్వతి,గ్రామ యూత్ కమిటీ అధ్యక్షులు ఎల్లంకి రాజేష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్, గ్రామ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కమిటీ సభ్యులు తుక్కాని లక్ష్మి, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## సాగునిటీ సమస్య పరిష్కరించాలని మండల వాసులు

మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని పూరేడిపల్లి గ్రామ రైతులు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుని శనివారం కలసి గ్రామాలలోని సాగునీటి సమస్యను చెప్పడం జరిగింది మల్లూరు ప్రాజెక్టులోని లాకులు వద్ద 25 మీటర్ల లోతు ఉన్న కారణంగా లాకులు వద్ద చెత్తాచెదారం నిండి నీళ్లు కాలువలకు రాకపోవడం జరుగుతుందని రైతులు లక్ష్మణ్ బాబుకి వివరించారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు వెంటనే స్పందించి ములుగు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో పరిస్థితిని వివరించి రైతుల పంట పొలాలు నీళ్లు అందని పరిస్థితి ఉన్నది కాబట్టి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపి లాకు లను క్లియర్ చేయాల్సిందిగా కలెక్టర్ ని కోరడం జరిగినది.అయన వెంట మంగపేట పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ తదితరులు ఉన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాకులమర్రి శ్రీలతను సన్మానించిన అయ్యప్ప స్వాముల బృందం



**ప్రభాతవార్త ఏటూరునాగారం డిసెంబర్ 13,** ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన కాకుల మర్రి శ్రీలత లక్ష్మీ నరసింహారావును తన నివాసంలో శనివారం శివాలయం అయ్యప్ప స్వామి కుటిరం స్వాములు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాములు వారి కుటీరం వద్ద త్రాగునీటి కొరకు బోరు,, రోడ్డు ,ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, కనీస వసతులను ఏర్పాటు చేయాలని కోరగా, వారు తక్షణమే స్పందించి వీలు అయినంత త్వరలోనే వసతులు పరిష్క రిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్పలు గురుస్వామి పాలకుర్తి పాపయ్య, బట్ట నర్సింహారావు ( బిరా బిరా),కునారపు సత్యం, వసంత రమేష్, బట్ట నవీన్, రామెల్ల గోపి, తిప్పన బోయిన నాగరాజు, పెద్దబోయిన ఆనంద్, కునారపు యోగి,చింతల విజయ్, చింటూ, కూరుకు సాంబయ్య, మాచర్ల శ్రీకాంత్, గణపతి, రంజిత్, రాములు, ప్రవీణ్, సర్దార్, రవితేజ, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో భక్తుల సందడి

మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.





మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీ నృసింహాస్వామి దేవస్థానంలో శనివారం కావడంతో ఇతర జిల్లాల నుండి, స్థానిక భక్తులు రావడంతో ఆలయ ప్రాగనం కిక్కిరిసి పోయింది. సెలవు రోజులు శని, ఆదివారాల్లో విశేష పూజలు, తైలాభిషేకం, సర్వదర్శనం, అలంకరణ ఉండటంతో స్వామివారిని చూడటానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని పూజారులు తెలుపుతున్నారు భక్తులకు ప్రసాదం వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు ముక్కాముల రాజశేఖర్ శర్మ, ఈశ్వర్ చందు శర్మ, పవనా చార్యులు, వెంకటనారాయణ శర్మ, రాజు శర్మ, శివరాజు సిబ్బంది సుధీర్ కుమార్, సీతారాములు, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ ని కలిసిన నాయకులు

కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త,

ఈనెల 11వ తేదీ జరిగిన కట్టంగూర్ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన ముక్కాముల శ్యామల శేఖర్ శనివారం శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ ను మండల నాయకులతో పాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సర్పంచ్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. నేతి విద్యాసాగర్ ను కలిసిన వారిలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి చత్రపతి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, ప్రముఖ వ్యాపారవేత్త నర్సింగ్ దుర్గయ్య, మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బొడ్డుపెల్లి సైదులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీను, చౌగోని జనార్దన్ గౌడ్, పోగుల నర్సింహగౌడ్, అంతటి గణేష్ పాల్గొన్నారు.



# నేడే రెండో విడత పోలింగ్

**జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**మధ్యాహ్నం రెండు గంటల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 13..**

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**రెండో విడత ఎన్నికలకు సంబంధించిన వివరాలు**

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈనెల 14న( ఆదివారం రోజున) ఐదు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 ఉన్నారు. ఇందులో పురుషులు 62692, మహిళలు 65621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో వార్డులు, సర్పంచ్ స్థానాలు కలిపి ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 ఉన్నాయి. ఒక గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 ఉండగా ఇందులో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248 కాగా పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు 1442 మంది ఉన్నారు. మొత్తం వార్డులు 694 ఉండగా ఇందులో ఏకగ్రీవమైన వార్డులు 120 ఉన్నాయి. పోలింగ్ జరిగే వార్డు స్థానాలు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658,ఓపివోలు 961(మొత్తం పిఓ, ఓపిఓలు 1619), 23మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

## సమాజంలో మహిళలపై, పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**డిసెంబర్ 13, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

:సమాజంలో మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న హింస, మరియు అక్రమ రవాణా నివారణ కోసం మై ఛాయిస్ ఫౌండేషన్ పనిచేస్తోంది అని ఫౌండేషన్ హెడ్ ఆఫ్ ఇంటర్వెన్షన్స్ అధినేత్రి పి. చోరగుండి అన్నారు స్థానిక హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ ఈ సంస్థ తన కార్యక్రమాలను ఆపరేషన్ పీస్ మేకర్ మరియు ఆపరేషన్ రెడ్ అలర్ట్ ద్వారా అమలు చేస్తోంది అని అన్నారు. ఆపరేషన్ పీస్ మేకర్ గృహ హింసను నివారించడంపై దృష్టి పెట్టి, సురక్షితమైన కుటుంబ వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. అవగాహన, కౌన్సెలింగ్ సహాయం మరియు న్యాయ-సామాజిక సేవలకు అనుసంధానం అందిస్తుంది. గృహ హింసకు జాతీయ హెల్ప్‌లైన్ 9333404141 అందుబాటులో ఉంది అని అన్నారు. ఆపరేషన్ రెడ్ అలర్ట్ పిల్లల అక్రమ రవాణా నివారణ కోసం సమాజంలో అవగాహన కల్పిస్తుంది.




సేఫ్ విలేజ్ కార్యక్రమాల ద్వారా కుటుంబాలు మరియు యువతను అప్రమత్తం చేస్తుంది అని అన్నారు. ట్రాఫికింగ్‌కు సంబంధించిన సహాయానికి టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 18004198588 అందుబాటులో ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ జన్ను క్రాంతి, సీనియర్ కౌన్సిలర్ యం. రత్న శ్రీ, సెంటర్ కో ఆర్డినేటర్ జి రీనా, అసిస్టెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. మోనిక, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి. భావన, మై ఛాయిస్ ఫీల్డ్ ట్రైనర్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఈవో ను కలిసిన టి ఆర్ టి ఎఫ్ నాయకులు



**డిసెంబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హనుమకొండ జిల్లా నూతనంగా డి ఈ ఓ గా బాధ్యతలు చేపట్టిన గిరిరాజ్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా టిఆర్టిఎఫ్ జిల్లా నాయకులు కలిసి శాలువా మరియు బొకేతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ టి ఎఫ్ చీఫ్ పాట్రన్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ లూనావత్ నరేందర్ నాయక్, జిల్లా అధ్యక్షులు గుండు సదానందం, అధ్యక్షులు బాసిరి రాజి బాపురావు, మరియు ఎస్. రవీందర్ కలిసి పలు అంశాలపై డీఈఓ తో చర్చించడం జరిగింది. డీఈఓ కూడా సమస్యల సాధన పట్ల టి ఆర్ టి ఎఫ్ యొక్క సహకారం కావాలని, అట్లాగే తనవంతు సహకారం అందిస్తానని, జిల్లాలో ఉన్నటువంటి విద్యా సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు.

## కాంగ్రెస్ సర్పంచ్ ల గెలుపుతోనే గ్రామాల అభిరుద్ది

**కొత్తగూడ డిసెంబర్ 13 ప్రభాత వార్త :**



కాంగ్రెస్ సర్పంచ్ ల గెలుపు తోనే గ్రామాల అభిరుద్ది చెందు తయాన్ని గ్రామీణ పంచాయితీ రాజ్ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం మండలంలోని గుంజేడు ముసలమ్మా దేవాలయంలో స్థానిక సంస్థలో గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్స సర్పంచ్ లు గెలువాలని ప్రత్యేక పూజలు చేశారు. మండలం లోని 24 గ్రామ పంచాయితీలలో ఆరు గ్రామ పంచాయితీలు కార్లయి, కోనాపురం, సాదిరెడ్డిపల్లి, మొండ్రాయి గూడెం, ఎంచగూడెం, రేన్య తండా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ఎకగ్రీవం సర్పంచ్ అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా శాలువాలు కప్పి అభినదించారు. మిగతా 18 గ్రామ పంచాయితీల సర్పంచ్ అభ్యర్థు లను గెలిపించాలని ప్రచారంలో ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజలకు తెలుపుతూ అధికారంలో వచ్చిన నుండి మండలంలో వందల కొద్ది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. కొత్తగూడ మరియు గంగారం మండలాలకు 1000 ఇందిరమ్మ ఇచ్చా ను అని అన్నారు. ప్రతి గ్రామానికి బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలలో అభివృద్ధి ఏమాత్రం చేయలేదని అన్నారు.18 గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి లను గెలిపించాలని ప్రచారం కు వచ్చిన మంత్రి సీతక్క కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలు ఇచ్చిన మాట కు కట్టు బడి పని చేస్తున్నా అని అన్నారు. కొత్తగూడ, గంగారం రోల్ మాడల్ మండలాలుగా తీర్చి దిద్దుతానని అన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థు లను ఓటు వేస్తే మురిగి పోవుడే తప్పా, దేనికి ఉపయోగం లేదని అన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు , గూడూరు సర్కిల్ సిఐ సూర్య ప్రకాష్ , ఎస్సై రాజకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి పరామర్శ

**కేసముద్రం, డిసెంబర్ 13, ప్రభాతవార్త,**



మండలంలోని విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు లక్కాకుల ఐలయ్య ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను నమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం పరామర్శించారు. ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో వంశీ, అనిల్, అజయ్ పాల్గొన్నారు.

## సర్పంచ్ గా చిర్ర ఏకాంతం గౌడ్

**కేసముద్రం, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

సముద్రం మండల కేంద్రంలో శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ ను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ విద్యారంగంలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ విద్యావేత్త చిర్ర యాకాంతం గౌడ్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తన స్వగ్రామమైన నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. కాగా శని వారం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పుష్పగుచ్చాలతో



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి తనవంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

## ఉద్యోగం వదిలాడు-సర్పంచ్‌గా గెలిచాడు

**నాడు పదవికి, నేడు ఉద్యోగానికి రాజీనామా**

**గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పంచాయతి పోరులో నిలిచిన యువకుడిని సర్పంచ్ పదవి వరించింది. ఒకప్పుడు ఏ గ్రామంలోనైతే ఎంపిటిసి సభ్యుడిగా పని చేసాడో మళ్లీ అదే గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసాడు ఆ యువకుడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన దారావత్ రవి పంచాయత్‌రాజ్ శాఖలో తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి పంచాయతి ఎన్నికల బరిలో నిలిచాడు. అధికార కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో ఎన్నికల్లో తలపడిన రాజు తన సమీప ప్రత్యర్థిపై 73 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. గతంలో 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో తీగలవేణి ఎంపిటిసి స్థానానికి పోటీ చేసి విజయం సాధించిన రాజు ప్రజాప్రతినిధిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న సమయంలోనే ప్రభుత్వ ఉద్యోగం రావడంతో తన పదవికి రాజీనామా చేసి ఉద్యోగంలో చేరాడు. తెలంగాణ ప్రత్యేకరాష్ట్ర ఉద్యమ సమయంలో అతని సోదరుడు శ్రీనివాస్ ఆత్మబలిదానానికి పాల్పడగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు తీసుకున్న నిర్ణయంలో భాగంగా రాజుకు ప్రభుత్వ ఉద్యోగం లభించింది. ఇంతకాలంగా ఆ ఉద్యోగంలో కొనసాగుతున్న రాజు పంచాయతి ఎన్నికలపై దృష్టి సారించి ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ బరిలో నిలిచాడు. గెలుపు సాధించాడు. ఆనాడు ఎంపిటిసి పదవికి రాజీనామా చేసి ఉద్యోగంలో చేరిన రాజు ఈరోజు మళ్లీ ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ పదవిని దక్కించుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమంటున్నాడు రాజు.

# సూరత్ సదస్సులో పాల్గొన్న వరంగల్ మేయర్ సుధారాణి

**వరంగల్ సిటీ డిసెంబర్ 13 ప్రభాతవార్త**

డిసెంబర్ 13, 14 తేదీలలో గుజరాత్ రాష్ట్రం సూరత్ నగరంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మేయర్ల 116వ కార్యనిర్వహాక సమావేశానికి వరంగల్ మహా నగరం నుండి ప్రతినిధిగా నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భుపేంద్ర పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశానికి దేశం నలుమూలల నుండి పలు నగరాల మేయర్లు హాజరయ్యారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున మేయర్ గుండు సుధారాణి ప్రాతినిధ్యం వహించిసుస్థిర అభివృద్ధి, నగరంలో అమలు చేస్తున్న వినూత్న పారిశుద్ధ్య అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సమావేశానికి



సూరత్ (గుజరాత్) నగర మేయర్ దక్షేష్ మవానీ అధ్యక్షత వహించగా, దేశం నలుమూలల నుండి పలు నగరాల మేయర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధి, నగర పరిపాలన, సుస్థిర అభివృద్ధి అంశాలపై చర్చలు జరిగాయి. ఆయా నగరాల మేయర్లు వివిధ అంశాలపై ఈ సదస్సులో మాట్లాడారు.

## రెండవ విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు "సర్వం సిద్ధం

**గీసుగొండ డిసెంబర్ 13 ప్రభాతవార్త.**



గీసుకొండ మండలంలో రేపు జరగబోయే 19 గ్రామ పంచాయతీలకు రెండవ విడత సాధారణ ఎన్నికలు సర్పంచి ,వార్డు నెంబర్ల ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని సిద్ధం చేశారు. ఈరోజు ( శనివారం) గీసుకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పిఓలకు, ఏపీఓలకు ఎలక్షన్స్ సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఆర్డీవో ఎంపీడీవో, తహసిల్దార్, ఎంపీ ఓ గారి చేతుల మీదుగా జరిగింది.

## చింతనెక్కొండ నూతన సర్పంచ్ రమేష్ యాదవ్‌కు ఘన సన్మానం

### -టిడబ్ల్యుజెఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బోనాల సాంబయ్య

**పర్వతగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త**

మండలంలోని చింతనెక్కొండ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన గాడుదుల రమేష్ యాదవ్‌ను శనివారం టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు,పర్వతగిరి మండల సీనియర్ పాత్రికేయులు(నవతెలంగాణ) బోనాల సాంబయ్య రజిత దంపతులు రమేష్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో యువ మండల నాయకులు వేల్పుల రాజు యాదవ్,బీఆర్ఎస్ వార్డు సభ్యులు మానస రాజశేఖర్,స్థానిక నాయకులు కార్యకర్తలు గాడుదుల రాజు, వంగ రాజు,గాడుదుల తరుణ్, అఖిల్, అరుణ్,అఖిల్, మెడల్ రావు,రాకేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త :**



మహిళలతోపాటు దివ్యాంగులకు కూడా ఆర్‌టిసి బస్సులలో ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలతో పాటు దివ్యాంగులకి కూడా ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే నిర్ణయాన్ని తీసుకున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా దివ్యాంగులకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకి హాఫ్ టికెట్ ఉన్న నేపథ్యంలో ఫ్రీ బస్ సౌకర్యం కల్పించటం వలన ప్రభుత్వంపై పెద్దగా ఆర్థిక భారం కూడా పడదని డాక్టర్ శేషు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్రీ బస్సు సౌకర్యంతో పాటు దివ్యాంగులకి పెన్షన్ రూ.6వేలకు పెంచి అమలు చేస్తుంది కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఎన్నికలలో హామీ ఇచ్చిన దివ్యాంగులకు 6వేలపెన్షన్ పై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వలన దివ్యాంగులకు అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు పెన్షన్ 6వేలు పెంచాలని డిమాండ్ చేశారు.

## కేయూకు ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తున్నాం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామని కేయూ జాక్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మంద వీరస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన విద్యార్థులు, ఉద్యమకారుల కు చారిత్రక కేంద్రంగా కాకతీయ విశ్వవిద్యాలయం నిలిచిందని వారు పేర్కొన్నారు. 2009 తెలంగాణ ఉద్యమంలో కేయూ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేయూ ను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు ఉద్యమకారులను ఉద్దేశించి ప్రసంగించాలని కోరారు. కె యూ లో ఉన్న సమస్యలపై పరిష్కారం చూపుతూ, విద్యార్థులకు సరిపడ హాస్టల్స్ లేవు, తరగతి గదులు సరిగా లేవు, చాలా విభాగాలలో రీసెర్చ్ చేద్దామంటే సరియైనటువంటి వసతులు కెమికల్స్ లేవు, పరిశోధక విద్యార్థులకు సైతం విభాగాలలో సరైన మౌలిక వసతులు లేవు. కాబట్టి విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, పరిశోధనా కేంద్రాలు, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న శాసనసభ్యులు మంత్రులు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కెయూ కు తీసుకొని రావాలన్నారు. అధిక సంఖ్యలో నిధులు కాకతీయ విశ్వవిద్యాలయానికి మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.వలివుల్లా ఖాద్రి డా. మంద వీరస్వామి, డా. సూత్రపుఅనిల్, డా.సురాసి కృష్ణ, డా.శ్రీనివాస్ నాయక్, డా.మధు, డా.రాజేందర్, డా.చందు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## మా ఆలయం క్యాసెట్ ఆవిష్కరించిన ఉమామహేశ్వర గురుస్వామి

**వరంగల్ సిటీ డిసెంబర్ 13 ప్రభాతవార్త**



వరంగల్ నగరంలోని శివనగర్ శ్రీ శివ విఘ్నేశ్వర దత్త సాయి దేవాలయం ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో మా ఆలయం క్యాసెట్ కట్ట మల్లన్న దేవస్థానం వేదికగా పోలా ఉమామహేశ్వర్ గురుస్వామి చేతుల మీదుగా ఆడియో క్యాసెట్ అంగరంగ వైభవంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శివ విఘ్నేశ్వర ఆలయ కార్యదర్శి చింతం యాదగిరి మాట్లాడుతూ తన స్వంత రచనతో గాయకుడు పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్ మధురమైన గానంతో శ్రీ విఘ్నేశ్వర ఆలయం కొరకు వ్రాసి గానం చేసిన గీతం ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు కవి గాయకులు శ్రీనివాస్ కి శుభాకాంక్షలు చెప్పారు. పలువురు ఆలయ ట్రస్ట్ సభ్యులు పాలకుర్తి శ్రీనివాసులు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ వారు ఆడెపు శ్యామ్ రాంపల్లి ఉపేందర్ . కొయ్యాడ శ్రీధర్, మారేడు పాక సతీష్, శీలం అశోక్ రెడ్డి, తోట శ్రీనివాస్ , ఆలయ పూజారి విశ్వేశ్వర శర్మ , కట్ట మల్లన్న అయ్యప్ప కుటీరం స్వాములు పాలకుర్తి రామ్మోహన్ , చక్రపాణి, జీవన్, కిషోర్ , విక్రమ్, శ్రీకాంత్, రాహుల్, పెద్దలు కళ్లెపు కిరణ్ కుమార్ , కక్కెర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి ఈదురు అనిల్ కుమార్

**వరంగల్ సిటి డిసెంబర్13 ప్రభాతవార్త**

గర్భిణీ స్త్రీలకు, అప్పుడే పుట్టిన పిల్లల కు సరైన సమయం లో వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి గా డాక్టర్ల సూచనల మేరకు అందివ్వాలని ఈదురు అనిల్ కుమార్ సూచించారు.వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు శనివారం జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోర్టు వరంగల్ పరిధిలోని విద్యానగర్ అంగన్వాడి సెంటర్లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల సెషన్ పరిశీలించి తగు సూచనలు చేశారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వరకు నిర్దేశించిన కాలమన ప్రకారం బాల బాలికలకు అందించి వ్యాధులకు గురికాకుండా ఉండాలని అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా అందించాలని సిబ్బందికి సూచించారు.ప్రజలు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తప్పనిసరిగా టీకాలను తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పని చేస్తున్న సిబ్బంది ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ సేవలందించాలని తెలిపారు.సంక్రమిత,అసంక్రమిత వ్యాధులు అరికట్టడంలో ప్రజలు ఆరోగ్య ప్రమాణాలు పాటిస్తూ గురికాకుండా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శ్రీలత,ఆశా కార్యకర్తలు సృజన, సుస్మిత,అంగన్వాడీ టీచర్ సంధ్య,అంగన్వాడీ ఆయా శుక్రాణి తదితరులు పాల్గొన్నారు .



# ఎన్నికలసంఘం మార్గదర్శకాలను తుంగలో తొక్కిన పంచాయతీరాజ్‌శాఖ

- జీపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు స్వల్ప రెమ్యూనరేషన్

- పదిరోజుల కష్టానికి రెండునుంచి మూడువేలు మాత్రమే..!!

- తక్షణమే సవరించాలని టీఎస్‌యుటీఎఫ్ డిమాండ్



జనగామ టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి పదిరోజులపాటు విధులు నిర్వహించిన వేలాదిమంది ఉపాధ్యాయులు, అధికారులకు స్వల్పమొత్తం రెమ్యునరేషన్ నిర్ణయించటం ద్వారా పంచాయతీరాజ్ శాఖ తీవ్రమైన అవమానానికి గురిచేసిందని తెలంగాణ రాష్ట్ర యూనైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ విమర్శించారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన నిర్వహించగా, రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులుగా పనిచేసిన ఉద్యోగులకు ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించకుండా భిక్ష వేసినట్లు రోజుకు రెండు వందలకంటే తక్కువగా నిర్ణయించడంపట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారన్నారు. స్టేజ్-1 రిటర్నింగ్ అధికారి - కేవలం రూ.3,500 (10రోజులకు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి కేవలం రూ.2,200, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారి - కేవలం రూ.2వేలు అదే సమయంలో ప్రతీరోజుకు సాధారణ టీఏ+డీఏ+ అదనపు డీఏ చెల్లించాలని టీజీఎస్ఈసీ (లేఖ నం. 1122/టీజీఎస్ఇసి-ఇఎం/2025, తేదీ నవంబరు 29 ద్వారా స్పష్టంగా ఆదేశించిందని, అయినా పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ఈనెల 10వ తేదీన ఇచ్చిన మెమో ద్వారా ఈ మార్గదర్శకాలను తుంగలో తొక్కి, ఉపాధ్యాయులను ఘోరంగా అవమానించారన్నారు. స్టేజి 1,2 రిటర్నింగ్ అధికారుల మధ్య కూడా తీవ్రమైన వ్యత్యాసం ఉందని, ఫలితంగా గురువారం పూర్తయిన మొదటి విడత ఎన్నికల్లో పలు గ్రామ పంచాయతీల్లో ఉపాధ్యాయులు ఈ రెమ్యూనరేషన్ ను తిరస్కరించారని తెలిపారు. కొన్ని జిల్లాల్లో ఆ రెమ్యునరేషన్ కూడా ఇవ్వలేదని, దాంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారన్నారు. మిగిలిన రెండు దశల ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలంటే 10వ తేదీన పంచాయతీరాజ్ శాఖ ఇచ్చిన మెమోను వెంటనే రద్దు చేయాలని, టీజీఎస్ఈసీ నిర్దేశించిన రేట్ల ప్రకారం పూర్తి టీఏ, డీఏ మూడో వంతు అదనపు డీఏ చెల్లించాలని, ఇప్పటికే విధులు పూర్తి చేసిన వారికి తేడా మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు, ఇంకా పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శికి, పంచాయతీరాజ్ డైరెక్టర్‌కు మెమోరాండం సమర్పించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## జనగామ బస్టాండ్‌లో చైన్‌స్నాచింగ్

- మహిళ మెడలోని మూడుతులాల బంగారుగొలుసు లాక్కెళ్లిన దుండగులు



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాకేంద్రంలోని బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న మహిళ మెడలోనుంచి దుండగులు చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన సంఘటన శనివారం మధ్యాహ్నం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామానికిచెందిన పైసా కిష్టమ్మ తన భర్త బాలయ్యకు చెయ్యివిరగడంతో జనగామ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో చూపించి తిరిగి తన గ్రామానికి వెళ్లడానికి మధ్యాహ్న సమయంలో జనగామ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతుండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కిష్టమ్మ మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు అపహరించారు. ఈ ఘటనపై బాధితురాలు కిష్టమ్మ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసుకుని బస్టాండ్ పరిసరాల్లోని సీసీకెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

- డీసీపీ రాజమహేంద్రనాయక్

తరిగొప్పుల, డిసెంబరు 13 ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శనివారం తరిగొప్పుల మండలకేంద్రంతో పాటు నర్సాపూర్, బొత్తల పర్రె, గ్రామాల్లో రెండో విడత స్థానిక ఎన్నికల సందర్భంగా స్థానిక ఎస్ఐ శ్రీదేవి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా ఓటు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా వ్యవహరించాలని, ఎన్నికల నియమావళిని ఎవరు ఉల్లంగించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏసిపి భీమ్‌శర్మ, సిఐ అబ్బయ్య, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం

చిల్పూర్, డిసెంబరు 13 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం అయిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కళ్యాణాన్ని అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని హన్మకొండ వాస్తవ్యులు వల్లెపు యాదగిరి-యాదమ్మ, బూరగడ్డ జ్యోతి, ఆదిత్య అక్షిత, నల్లకుంట సాయిక్రిష్ణ -తేజస్వి, వరంగల్ వాస్తవ్యులు ప్రారంభించి పంపిణీచేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ఆలయ ట్రస్టు బోర్డ్‌చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు పకడ్బందీగా జరిగేవిధంగా జాగ్రత్తచర్యలు తీసుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

తరిగొప్పుల, డిసెంబరు 13 ప్రభాతవార్త :



రెండో విడత పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగే విధంగా ఎన్నికల సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. శనివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో, జోనల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ఎన్నికల నిర్వహణా సమీక్ష సమావేశంలో అవగాహన కల్పించారు. మండలంలోని 13గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన 126 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తొందరగా వెళ్లి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిగే విధంగా పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆర్‌డిఓ గోపీరామ్, ఎంపీడీవో లావణ్య, తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపిఓ క్రిష్ణ కుమారి, ఏవో విక్రమ్ మనోహిత్, ఎస్ఐ శ్రీదేవి, వివిధ గ్రామాల ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోవాలి

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త :



ఓటుహక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (ఆదివారం) జరగనున్న రెండవ విడత పోలింగ్‌కి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్ ఏర్పాటు చేస్తున్నామని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 14వ తేదీన (ఆదివారం)ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు.

## కోడూరు సర్పంచ్‌ను సన్మానించిన కుమ్మరి శాలివాహనులు

రఘునాథపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త : మొదటి విడత ఎన్నికల్లో రఘునాథపల్లి మండలం కోడూరు సర్పంచ్‌గా గొడిశాల లలిత సోమయ్య సర్పంచ్‌గా ఎన్నికైనందున శాలివాహనసంఘం అధ్యక్షులు, ఉపసర్పంచ్ ఎలిశాల అశోక్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా కుమ్మరులు విద్యా, వైద్యం, రాజకీయ, అన్నిరంగాలలో ముందు ఉండాలని అన్నారు. అలాగే నామినేటెడ్ పోస్టులు ఏవైతే ఉన్నాయో అవి కుమ్మరులకు అవకాశం కల్పించాలని ఆయన తెలంగాణ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొడిశాల నరసయ్య, ఎలిషాల ఆంజనేయులు, గొడిశాల యాదగిరి, దామర అబ్బయ్య, గొడిశాల హరీష్, ముఖ్య కార్యకర్తలు సన్మానించి అభినందనలు తెలియజేశారు.



# గ్రామాల్లో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

-ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి ఓట్ల కోసం అభ్యర్థన
-సాయంత్రమైందంటే ముక్కా చుక్కతో ఎర
-చలి ఉన్నప్పటికీ ఇంటింటి ప్రచారం
-హోరెత్తిస్తున్న మైకుల్లా మోత
-పట్టణంలో ఉంటున్న ఓటర్ల కోసం ఆరా

చెన్నారావుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది.ఎన్నికల్లో భాగంగా మండలంలోని 30 గ్రామ పంచాయితీల్లో ఒకటి ఏకగ్రీవం కాగా 29 గ్రామాల్లో ఎన్నికలు ఈనెల 17న జరుగనున్నాయి.ఇందులో భాగంగా ఈ నెల 9న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అదేరోజు అభ్యర్థులకు గుర్తులు కేటాయించబడ్డాయి.మరుసటి రోజు నుంచే అభ్యర్థుల ప్రచారం మందకోడిగా సాగినా క్రమేనా ఊపందుకుంది.తుది ఘట్టానికి మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో బరిలో నడిచిన సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు బిజెపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ గుర్తులతో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు.

**-చలి ఉన్నప్పటికీ ఇంటింటి ప్రచారం...:** కాగా ప్రస్తుతం చలికాలం. ఆపై తీవ్రమైన చలిని లెక్క చేయక అభ్యర్థులు తెల్లవారకముందే గుర్తులతో ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. తమకు కేటాయించిన గుర్తులపై ఓటు వేయాలని ఓటర్లను ప్రాధేయ పడుతున్నారు. మహిళా అభ్యర్థుల సైతం తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.




**సాయంత్రం అయితే చుక్క ముక్కతో ఎరా...:** కాగా స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రచారం తారస్థాయికి చేరుకుంటుండగా ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. సాయంత్రం అయిందంటే చుక్కా ముక్కతో ఓటర్లకు ఎరవేస్తూ తమ వైపు లాగేసుకుంటున్నారు. నేరుగా కొంతమంది పానీయాలను, మద్యం బాటిల్లను, చికెన్ ముక్కలను ఇండ్లకే పంపిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

**-హోరెత్తేస్తున్న మైకుల్లా మోత.... :** ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యర్థులు మైకుల మోతతో హోరెత్తిస్తున్నారు. తమ ప్రస్థానం పలుకుబడి పార్టీలను కలుపుకొని రూపొందించిన పాటలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచార రధాలు తిరుగుతున్నాయి.

**-పట్టణాల్లో ఉంటున్న ఓటర్ల కోసం ఆరా...** కాగా గ్రామాల్లో ఎక్కువమంది ప్రజలు ఉపాధి , ఉద్యోగం వంటి అవకాశాల కోసం పట్టణాల్లో నివసిస్తుంటారు. వారి కోసం ఆయా పార్టీల అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. వార్డు నుండి మొదలుకొని సర్పంచ్ స్థాయి వరకు ఒక్కొక్కరి పేర్లను నమోదు చేసుకొని మొబైల్ ఫోన్ల ద్వారా సంభాషిస్తూ వారిని మచ్చిక చేసుకునే పనులు కొనసాగిస్తున్నారు. రవాణా చార్జీలతో పాటు ఇతర ఖర్చులు తామే భరిస్తామంటూ అభ్యర్థులు వారిని ప్రదక్షణం చేసుకుంటున్నారు.ఏదేమైనా గ్రామాల్లో ఎన్నికల కోలాహలం స్పష్టంగా కనిపిస్తుంది.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నెక్కొండ,డిసెంబర్ 13,ప్రభాతవార్త



నెక్కొండ పట్టణానికి చెందిన బొమ్మెరబోయిన కిరణ్ అనిల్‌ల తల్లి మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్ పార్థివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారి వెంట పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్, ఆంజనేయస్వామి, దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు,రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి,8వ వార్డ్ సభ్యులు చల్లా విష్ణు వర్ధన్ రెడ్డి రావుల నర్సింహా రెడ్డి, కదురు సాంబయ్య, జగన్, కక్కెర్ల శ్రీనివాస్, పెద్దకాసు మల్లయ్య, చల్లా చందు రెడ్డి, నేతుల సారంగం, బండి చిన్ని, కక్కెర్ల నాగయ్య, దుర్గాల అశోక్, బాల్నే ప్రశాంత్ తదితరులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బ్యాలెట్ పత్రం నమూనాపై అధికారులకు ఫిర్యాదు

చెన్నారావుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని సర్పంచ్ అభ్యర్థి బ్యాలెట్ నమూనాపై బిఆర్ఎస్ నాయకులు శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు.దీనిపై చర్యలు తీసుకోవాలంటూ వారు ఎంపీడీవో ఎన్నికల అధికారి వెంకట సాయి శివానంద్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ బరిలో మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు ఉన్నారన్నారు. వారికి కేటాయించిన గుర్తులు ఉన్న బ్యాలెట్ పేపర్ వరుసగా కాకుండా పక్కపక్కన వచ్చేలా ముద్రించారన్నారు. దీనివల్ల రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల గుర్తులు పక్కపక్కనే వచ్చాయన్నారు.దీంతో బ్యాలెట్ పేపర్ మడిచినప్పుడు శిరా మరకలు మరో గుర్తుపై పడి ఓటు చెల్లకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా వరుస క్రమంలో క్రింద రావాల్సిన ఏడో నెంబర్ గుర్తు రెండో నెంబర్ పక్కనే రావడంతో గందరగోళానికి గురయ్యే పరిస్థితి ఉందన్నారు.ఈ విధానం వల్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి నష్టం జరుగుతుందన్నారు.అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకే ఇలా చేశారని వారు ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వరుస క్రమంలో ఉండే బ్యాలెట్ పేపర్ ఉపయోగించాలన్నారు.కాగా ఇదే విషయంపై ఎంపీడీవో మాట్లాడుతూ ఈ విషయం తమ పరిధిలోకి రాదని డిపిఓనీ గాని కలెక్టర్‌ను గానీ సంప్రదించాలని సూచించారు.

## రెండవ విడుత పంచాయితీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

దుగ్గొండి,డిసెంబర్ 13,ప్రభాతవార్త



రెండవ విడుత పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉండాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు.మండల కేంద్రంలో శనివారం హైస్కూల్లో పోలింగ్ సామాగ్రి కేంద్రాన్ని పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా చేయాలన్నారు.దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి,వెంకటాపురం గ్రామాల్లో హరిత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పంచాయితి ఎన్నికల్లో 33 గ్రామపంచాయితీలకు గాను 92అభ్యర్థులు బరిలో నిలిచారు.282 వార్డులకు 577 అభ్యర్థులు బరిలో నిలిచారు.నారాయణ తండ గ్రామపంచాయితీ సర్పంచ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.33 గ్రామ పంచాయితీల్లో సిబ్బంది రిటర్నింగ్ అధికారులు 33,ప్రొసింగ్ అధికారులు 274,ఓపిఓ ఆదర్ పోలింగ్ అధికారులు 323,జోనల్ అధికారులు నలుగురు,మైక్రో ఆబ్జర్వర్ ఏడుగురు,641 సిబ్బంది,155మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్నారని,282 పోలింగ్ స్టేషన్లకు గాను 641మంది సిబ్బంది పని చేస్తున్నారని ఎంపిడిఓ లెక్కల అరుంధతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు, నోడల్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట వార్త

## వార్డెన్ వీరన్న పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 13,ప్రభాతవార్త



పుచ్చిపోయిన కూరగాయలను తీసుకొచ్చి విద్యార్థులకు వండిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ వీరన్న పై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్, చుక్క ప్రశాంత్ అన్నారు.శనివారం ఏఐఎఫ్‌డి ఎస్ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం బాలురు హాస్టల్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కిచెన్ రూమ్‌లో ఉన్నటువంటి కూరగాయలను పరిశీలించగా టమాటాలు దోసకాయ వంకాయలు మొత్తం పుచ్చిపోయి పురుగులు ఉన్నాయని అన్నారు.ఈ రకమైనటువంటి కూరగాయలను తక్కువ ధరకు వస్తున్నాయని తీసుకువచ్చి కుళ్ళిన కూరగాయలను విద్యార్థులకు వండిస్తున్నారని వారు వాపోయారు.ఈ విధంగా చేయడం వలన విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తాయని అదేవిధంగా ఫుడ్ పాయిజన్లు అవుతాయని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను చదివిస్తుంటే వారికి మంచి భోజనం అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు భావించి హాస్టల్లో చేర్పిస్తే కనీసం ఏమాత్రం ఆలోచించ కుండా విద్యార్థులకు ఈ రకమైన కూరగాయలు తెచ్చి వండివడమనేది సరికాదని అన్నారు.కిచెన్ రూమ్ కూడా శుభ్రం లేదని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డెన్ బీరన్న పై చర్యలు తీసుకోవాలని అన్నారు.లేనియెడల పెద్ద ఎత్తున ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎఫ్ డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త



నిబద్ధతతో పని చేస్తూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ కోరారు.శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో నేడు జరగబోయేటువంటి ఎలక్షన్లలో, 17తారీకు జరగబోయేటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో బీసీ ఎస్సీ ఎస్టీ మంచి నాయకున్ని చూసి ఎన్నుకోవాలని,మచ్చ లేనటువంటి నాయకుని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతా మనీ హామీ ఇస్తున్నటువంటి మంచి నీతి నిజాయితీపరులు గల అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు.ఎప్పుడైనా కూడా బీసీ రాజ్యాధికార సమితి యొక్క సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని,అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు గెలుపొంది ఆ తర్వాత కూడా ఈ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలని అటువంటి దృఢ సంకల్పంతో ముందుకు పోవాలన్నారు.

## దొంగల హల్ చల్

ఖానాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలో దొంగలు హల్చల్ సృష్టిస్తున్నారు.శనివారం ఖానాపురం మండల కేంద్రంలోని రామాలయంలో హుండీలో ఉన్న నగదును దొంగలించిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.శ్రీరాముని ఆలయంలో ఉన్న హుండీ అపహరించి దానిలో ఉన్న నగదు రూపాయలు రెండువేలను దొంగలించి అట్టి హుండీని ఆలయంలో ఉన్నటువంటి యాగశాలకు సమీపంలో పడవేసి వెళ్లినట్లు వారు తెలిపారు.ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

భూపాలపల్లి,డిసెంబర్13, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ప్రచారం నిర్వహించారు. రూరల్ మండలంలోని గొర్లవీడు గ్రామంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ బలపరిచిన రాంనేని తులసి రవిందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెండేళ్ల రేవంత్‌రెడ్డి సర్కార్ పాలనలో ఎంతో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందని, గ్రామాలు మరింత అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ మేరకు గ్రామంలో వాడవాడల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అదే విధంగా బీసీ సర్పంచ్ అభ్యర్థి రాంనేనీ తులసి రవిందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షు డు రవి పటేల్ గొర్లవీడు గ్రామ ప్రజలను కోరారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాధికారం సాధించాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే రాంనేని రవీందర్ గత కొన్నేళ్లుగా గ్రామంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఉదున్నాడని, ఎటువంటి పదవులను ఆశించకుండా ఎన్నో ఏళ్లుగా ప్రజా క్షేత్రంలో పనిచేస్తున్నారని అన్నారు. బీసీ బిడ్డను ఈ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరటం జరిగింది.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కేటికే 1వ గనిలో కార్మికులపై వేదింపులు

### సదరు అధికారులపై చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి, డిసెంబర్13, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో కార్మికులపై వేదింపులు మానుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచి వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నం అవినాష్ డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ కేటికే 1వ గనిలో పనిచేస్తున్న కార్మికులను మైనింగ్ అధికారులు తీవ్రంగా మానసిక, శారీరకంగా వేదించటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఫిల్లింగ్ పనులు నిర్వహిస్తున్న క్రమంలో కార్మికులపై అనవసరమైన మానసిక ఒత్తిడి, అవమానకరమైన ప్రవర్తన కొనసాగుతుందన్నారు. పని సమయంలో త్రాగునీటి సౌకర్యం కల్పించకపోవటం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది అవుట్ మస్టర్‌లను కావాలనే ఆపివేసి, రోజు వారి హాజరు, వేతనాలకు సంబందించిన సమస్యలను సృష్టించి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారనఅ అన్నారు. హక్కుల కోసం ప్రశ్నించిన వారిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి వేదింపులకు గురి చేయటం జరుగుతుందన్నారు. గనిలోని 1 సీంలోనఅ 17 డీప్ ప్రాంతంలో త్రాగునీరు లేనందున 3వ సీం జీరో లెవల్‌లో వాటర్ పాయింట్ ఉండటం వలన లోతైన ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులు అసౌకర్యంకు గురవుతున్నారని అన్నారు. కార్మికుల విషయంలో అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలను చేపడతామని రత్నం అవినాష్ హెచ్చరించారు. కేంద్ర కమిటీ నాయకులు దేవరకొండ మధు, బ్రాంచి సెక్రటరీ బాషనపల్లి కుమారస్వామి, ఫిట్ సెక్రటరీ అన్నాడి మాల్లారెడ్డి, నాయకులు మొగిలి, రమేష్, పాష తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన జూబ్లీ నగర్ సర్పంచ్

రేగొండ డిసెంబర్ 13 ప్రభాతవార్త :



మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని నూతనంగా ఎన్నికైన జూబ్లీ నగర్ సర్పంచ్ మూలగుండ్ల లావణ్య శ్రీనివాస్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచిగా గెలుపొందిన లావణ్యకు రమణారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఉపసర్పంచ్ బత్తుల శ్రీధర్, వార్డ్ మెంబర్లు చిలుకల రాజయ్య, తుమ్మనపల్లి ప్రశాంత్, బైరం శ్రీను, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావటి యాదగిరి, జిల్లా నాయకులు పొరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇన్నా ఎండి చింతి రెడ్డి విజయ్ రెడ్డి, నాయకులు చింతి రెడ్డి రాజేష్ రెడ్డి, పొరెడ్డి మహిపాల్ రెడ్డి, ఆరుట్ల రఘు, పటేల్ దిలీప్ రెడ్డి, బత్తుల విష్ణు, మట్ల రఘు, ఆరుట్ల నగేష్, జంగిటి చిన్న శ్రీను, ఎర్రబెల్లి కిరణ్ రావు, పసుల కిషన్, పసుల మహేందర్, జెల్ల చిరంజీవి, జూపాక రమేష్, కాజీపేట సతీష్, ఐరెడ్డి రాజిరెడ్డి, కొత్త యాకుబ్ రెడ్డి, బాలాజీ రాజు, పసుల మొగిలి, జంగిటి రాజు, జంగిటి బాలాజీ, జంగిటి శివ తది తరులు పాల్గొన్నారు.

## బీసీ జెఏసి యువజన కమిటీ నియామకం

రేగొండ డిసెంబర్ 13 ప్రభాతవార్త :

బీసీ జెఏసి యువజన కమిటీని శనివారం బీసీ జేఏసీ రేగొండ మండల చైర్మన్ పట్టెం శంకర్ ఆధ్వర్యంలో నియామకం చేశారు. రేగొండ మండల జేఏసీ ప్రధాన కార్యదర్శిగా ఫైండ్ల శ్రావణ్, బీసీ జెఏసి రేగొండ టౌన్ అధ్యక్షులుగా ఎంజాల అనిల్, యువజన అధ్యక్షుడిగా కొమ్రరాజు రాజు భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పున్నం ప్రవీణ్ ను నియమించినట్లు పట్టేం శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి, రేగొండ సర్పంచ్ వారణాసి మోనిక అజయ్, నాయకులు గండి తిరుపతి, తూముల రమేష్, ముదురుకోల తరుణ్, మేకల రాజు, పున్నం పృధ్వి, పొన్నం కరుణ్, బొజ్జం గణేష్, కసుభోసుల సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి మహిళలకు క్రీడ పోటీలు


భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



సింగరేణి డే పురస్కరించుకొని స్థానిక డా..బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం నందు మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సేవ అద్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవ అద్యక్షురాలు మాట్లాడుతూ మీరు ఆడిన క్రీడా పోటీలు కేవలం ఆటలు మాత్రమే కాదని, మనలో ఉన్న సహకారం, క్రమశిక్షణ, ఆరోగ్యం, ఉత్సాహం వంటి విలువలను మరొకసారి మనకు గుర్తు చేశాయి అని అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలే. గెలుపు–ఓటములు సహజం, పాల్గొనే ధైర్యం, కలిసికట్టుగా ముందుకు సాగే తపన అదే నిజమైన విజయమని నేను నమ్ముతను అని అన్నారు. సేవ సభ్యుల సేవాభావం, మీ అంకితభావం మన సంస్థకు, మన సమాజానికి అమూల్యమైనవిఅని తెలియజేశారు . క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు, ఉత్సాహంగా పాల్గొన్న సేవ సభ్యులకు,ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను 23.12.2025 రోజున డా.బి ఆర్ అంబేద్కర్ స్టేడియం లో సాయంత్రం 5.00 గంటలకు నిర్వహించే "సింగరేణి దినోత్సవం" కార్యక్రమములో ఏరియా జిఎం గారి చేతుల మీదుగా ఇవ్వ బడునని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏరియా పర్సనల్ మేనేజర్ , శ్యాంసుందర్, పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ ,స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, సేవా సెక్రటరీ రుబీనా, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన వారిని అభినందించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, డిసెంబర్13, ప్రభాతవార్త



మొదటి విడత జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను శనివారం భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అభినందించి శాలువా కప్పి సన్మానం చేశారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏను గెలుపొందిన ప్రజా ప్రతినిధులు గౌరవ పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పూలబొకేలను అందించి స్వీట్లు పంచారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు గ్రామ అభివృద్ది కోసం పాటుపడాలని కోరారు.

## వెంకటేశ్వర్లపల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం పని చేస్తా

### ఎమ్మెల్యేను కలిసిన గ్రామ సర్పంచ్ కాడవేన సరిత యుగేంధర్

రేగొండ డిసెంబర్ 13 ప్రభాతవార్త :



వెంకటేశ్వర్లపల్లి గ్రామాభివృద్ధికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో నిరంతరం పని చేస్తానని గ్రామ సర్పంచ్ కాడవేన సరిత యుగెంధర్ అన్నారు. శనివారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ను గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి, స్వీటు తినిపించారు. అనంతరం సర్పంచ్, వార్డు మెంబర్లకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 338 ఓట్ల మెజారిటీతో గెలిపించిన వెంకటేశ్వర్లపల్లి ప్రజలందరికీ రుణపడి పడిఉంటానని అన్నారు. గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలోని నిరు పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్ నాయకులు నాయినేని సంపత్ రావు, సురం వీరేందర్, చిగురు మామిడి కుమారస్వామి, చిగురు మామిడి రాజు, జయ్యారపు కొమురయ్య, పొనగంటి వీరబ్రహ్మం, గౌడ గాని తిరుపతి, కాడబోయిన అశోక్, బోళ్ల చిరంజీవి, బండారి శ్రీను, నంద్రే శ్రీను, కానుగంటి చంద్రమోళి, బానోతు సంతోష్, కాడబోయిన ఎర్ర కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మామను చంపిన కేసులో అల్లుడు,తల్లిదండ్రుల అరెస్ట్

**-డీఎస్పి తిరుపతిరావు**

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్13,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలో మామను చంపిన అల్లుడు కేసును 24గంటల్లో చేదించి నిందితులను అరెస్ట్ చేసినట్లు డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మహేందర్ రెడ్డితో కలసి వివరాలు వెల్లడిస్తూ మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలం మర్రిగూడెం శివారు బోజ్యతండాకు చెందిన లాలునాయక్ తన కూతురు సాయిలహారిని కురవి మండలం గుండ్రాతిమడుగు శివారు పెద్దతండాకు చెందిన నిందితుడు గుగులోతు గాంధీబాబుకు ఇచ్చి వివాహం చేయగా వారు ప్రస్తుతం పట్టణంలోని మిర్త్రీకాలనీలో నివాసం ఉంటున్నారు. నాటి నుండి అదనపు కట్నం కోసం తన తల్లిదండ్రులు, చెల్లెలుతో కలసి వేదిస్తున్నాడని గతంలో భర్త,అత్తమామలపై కేసు పెట్టగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసి కూతురుని వారి ఇంటికి తీసుకెళ్లారన్నారు. అప్పటి నుండి కేసును వెనక్కి తీసుకోవాలని, అధనపు కట్నం తీసుకరావాలని తీవ్రంగా హింసిస్తున్నారన్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి కూడా గొడవ పడుతుండగా విషయాన్ని తన తండ్రి లాలునాయక్‌కు చెప్పగా తన కుమారుడు ప్రదీప్‌ను తీసుకొని వెళ్లగా అందరు కలసి వారిపై దాడి చేయడంతో లాలునాయక్ అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతో కుమారుడు ప్రదీప్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని 24గంటల్లో నిందితులు గుగులోతు గాంధీబాబు, గుగులోతు సీతారాం, గుగులోతు కవిత లను అరెస్ట్ చేసినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్, ఎస్సై షకీర్, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.






## ఎన్నికల నిబందనలు పాటించాలి

**-సీఐ రవికుమార్**

**బయ్యారం,డిసెంబర్13,ప్రభాతవార్త:**



మండలంలో నేడు జరిగే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు, రాజకీయ పార్టీల నాయకులు తప్పకుండా ప్రభుత్వ నిబందనలు పాటించాలని గార్ల,బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. శనివారం సీఐ మీడియాతో మాట్లాడుతూ అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, ఓటర్లు నిబందనల ప్రకారం పోలీస్‌స్టేషన్ లోపలికి సెల్‌ఫోన్ తీసుకెళ్లకూడదని, ఓటర్లు క్యూ పద్ధతిని పాటించి ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్‌కు 200మీటర్ల లోపు ఉన్న ఇండ్లలో ఆ ఇంటికి సంబందించిన వారు మాత్రమే ఉండాలని, ఇతరులు ఉండకూడదని, దగ్గర్లోని షాప్‌లు కూడా మూసి వేయాలని, 163(144)బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉన్నందున 200మీటర్ల అవతల గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు. ఓటు వేసిన వెంటనే పోలింగ్ స్టేషన్ వదిలి వెళ్లిపోవాలన్నారు. ఓటు వినియోగించుకునే వారు విదిగా ఎలక్షన్ కమిషన్ వారు సూచించిన గుర్తింపు కార్డులను వెంట తీసుకెళ్లాలన్నారు. ఎవరు కూడా రెచ్చగొట్టె మాటలు, దూషణలు చేసుకోకూడదని, దొంగ ఓట్లు వేయకుండా ఓటరు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకూడదని సీఐ రవికుమార్ అన్నారు.

## ఎన్నికల విధుల పారితోషకాన్ని ఇప్పించాలి

**చిన్నగూడూరు,డిసెంబర్13,ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు వారికి కేటాయించిన మండలంలో విదులు నిర్వహించడానికి చిన్నగూడూరు మండలానికి ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. వారికి కేటాయించబడిన గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం విధులు నిర్వహించడానికి వచ్చిన అధికారులకు మొండిచేయి చూపడంతో రెండు రోజులకు సంబందించిన ఎన్నికల పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగోలిగూడెం మేఘ్యతండా గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో ఉండబడిన అధికారులు 32మంది ఉండగా వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన పారితోషికాన్ని ఎంపిడివోను అడుగగా కలెక్టర్ నుండి ఎలాంటి సమాచారం రాలేదని చెప్పడంతో అక్కడకు చేరుకున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు మధుకర్‌బాబుకు విషయాన్ని వివరించగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని బదులిచ్చారు. అధికారులు మాత్రం మాకు రావాల్సిన పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.

## రైల్వే మెయింటనెన్స్ ప్రాజెక్టు మానుకోటలోనే ఏర్పాటు చేయాలి

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్13,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాకు కేటాయించిన రైల్వే మెగా మెయింటనెన్స్ ప్రాజెక్టును ఈ ప్రాంతంలోనే నిర్మించాలని ప్రాజెక్టు సాధన కమిటీ చైర్మన్ డోలి సత్యనారాయణ కోరారు. శనివారం స్థానిక గంగపుత్ర భవన్‌లో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి రైల్వే ప్రాజెక్టు ఇక్కడే నిర్మించాలని రైల్వే పెద్దలను, ప్రజాప్రతినిధులను కలసి విజ్ఞప్తులు అందజేశామని ఇక చేయాల్సింది ప్రజా ఉద్యమమే అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు ప్రాజెక్టు వల్ల జరిగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రాజెక్టు తరలిపోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకరావాలన్నారు. ఈ సమావేశంలో మైస శ్రీనివాస్, మార్నేని వెంకన్న, ఖలీల్, రాజమౌళి, పీరయ్య, పిల్లి సుధాకర్, మండల వెంకన్న, ఫరీద్, రవి, ఎల్లయ్య, లక్ష్మణ్, నాగయ్య, వెంకన్న, సత్యనారాయణ, రామచంద్రు, శ్రీనివాస్, ప్రేమ్‌చంద్‌వ్యాస్, సమ్మయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, గోపాల్, విష్ణువర్ధన్, జాని, యాకయ్య, లింగయ్య, పాషా, యాకయ్య, ఉపేందర్, వెంకన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## అనాధగా మారిన పూర్వ విద్యార్థికి చేయూత

**మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్13,ప్రభాతవార్త:**



జిల్లాలోని సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామంలో బచ్చలకూర వెంకన్న ఇటీవల అకాల మరణం చెెడడంతో తల్లి, తండ్రి లేక అనాధగా మారిన పూర్వ విద్యార్థి బచ్చలకూర మౌనికను నాడు కొత్తూరు(సి)ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా చేసి పదవీవిరమణ పొందిన గుగులోతు కిషన్‌నాయక్ తన సొంత ఖర్చులతో 50కేజిల బియ్యాన్ని సహాయంగా అందజేశారు. విద్యార్థి చదువు కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. దుడ్డెల రామ్మూర్తి, మన్సూర్, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శభరీష్

**బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 13.**



మండలంలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఆదివారం జరుగబోతుండటంతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శభరీష్,డిఎస్పీ తిరుపతి రావు,మండలంలోని కొత్తపేట,బయ్యారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అలాగే పోలీస్ బందోబస్తుతో పాటు,ఓటర్లకు మౌళిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.మండల కేంద్రంలో ఎన్నికలు జరుగుతున్న తీరును గార్ల బయ్యారం సీఐ రవి కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.మండలంలో సమస్యాత్మక గ్రామపంచాయతీలను ముందుగానే గుర్తించి ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట ఎస్ఐలు తిరుపతి, మైబూబీ,హెడ్ కానిస్టేబుల్స్, ఇతర పోలీస్ సిబ్బంది,ఎన్నికల పర్యవేక్షకులు, తదితరులున్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన జెసి

**చిన్నగూడూరు,డిసెంబర్13,ప్రభాతవార్త:**



రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా చిన్నగూడూరు మండలకేంద్రంలోని మండల పరిషత్ ఆవరణలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో శనివారం పరిశీలించారు. మండలంలోని 9గ్రామ పంచాయతీలకు 81వార్డులకు గాను 81పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి పంపిణీ తరలించు విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నాడు. జెసి వెంట తహశీల్దార్ సంపత్‌కుమార్, ఎంపిడివో సుజాత, మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, మండల అధికారులు ఉన్నారు.

## ఇరుముడి చేసిన అయ్యప్ప మాలధారణ స్వాములు

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్13,ప్రభాతవార్త:**



అయ్యప్ప మాలధారణ చేసి 45రోజులు నిష్టగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాల ధరించిన నాటి నుండి చెప్పులు కూడా వేసుకోకుండా నిత్యం అయ్యప్ప నామ స్మరణతో భజనలు చేస్తూ నిష్టగా అయ్యప్పస్వామిని కొలిచారు. గురుస్వాములు మస్తాన్‌రెడ్డి స్వామి, నాళ్ల లక్ష్మినర్సింహస్వామి, నలమాస రవిల ఆధ్వర్యంలో 50మంది స్వాములు శనివారం స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలై వెళ్లారు. ఈ కార్యక్రమంలో బోనగిరి ప్రసాద్‌స్వామి, వినోద్‌స్వామి, నాగరాజుస్వామి, ప్రదీప్‌స్వామి, సాయిస్వామి, హుస్సేన్‌స్వామి, ఉపేందర్‌స్వామి తదితరులు ఉన్నారు.

# ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వచ్చవల్ టోప్పో**

**నర్సింహులపేట, డిసెంబర్13**




పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, ఎన్నికలకు హాజరయ్యే ఉద్యోగులు విధుల్లో నిరక్ష్య్లం చేయవద్దని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వచ్చవల్ టోప్పో అన్నారు. శనివారం నర్సింహులపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన పరిశీలించి అక్కడి అధికారులకు సూచనలు చేశారు. తొర్రూరు ఆర్డీఓ గణేష్, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ విజేందర్ రెడ్డి, స్థానిక ఎంపీడీవో రాధిక, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీఓ కిన్నెర యాకయ్య పర్యవేక్షణలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. తమకు కేటాయించిన బస్సులలో రూట్, రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో తరలి వెళ్లారు. స్థానిక ఎంపీడీవో రాధిక తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీఓ కిన్నర యాకయ్య ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు తీసుకున్నారు. మండలంలోని 23 పంచాయితీలు ఉండగా అందులో ఒకటి గోపాతండా పంచాయతీ ఏకగ్రీవం కాగా మిగతా 22 పంచాయితీలకు గాను 186 పోలింగ్ కేంద్రాలు, ప్రైసీడింగ్ అధికారులు 22 మంది, 186 ఓపీలకు ఇంకా కొంత మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.

## నర్సరీతో ప్రాణభయం పాములతో వేగలేకపోతున్నాం

**మోడల్ స్కూల్ సమీపంలో కూతేడు పాము ప్రత్యక్షం**

**నెల్లికుదురు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



మండల కేంద్రం నెల్లికుదురు మోడల్ స్కూల్ పరిసరాల్లో, గ్రామ ఇళ్ల మధ్యన గతంలో నెలకొల్పిన పల్లె ప్రకృతి వనం వలన విష సర్పాల నుండి గ్రామ ప్రజలతోపాటు, సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని ఆ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం రాత్రి ప్రజలు అటు ఇటు సంచరించే సమయంలోనే పల్లె ప్రకృతి వనంలో నుండి అతి పెద్దదైన కూతేడి పాము రోడ్డుపైకి రావడానికి కాలనీవాసులు అప్రమత్తమై చాకచక్యంగా విష సర్పాన్ని చంపి, ప్రజలకు కానీ, స్కూల్ విద్యార్థులకు గాని ఎలాంటి హాని కలగకుండా ప్రయత్నం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు చనిపోయిన కూతేడు పామును ఉంచి అధికారులు స్పందించి ఊరు మధ్యలో జన సంచారం మధ్యన ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని మరో ప్రదేశానికి తరలించి పొంచి ఉన్న ప్రమాదాల నుండి కాపాడాలని గ్రాస్తులు డిమాండ్ చేశారు.

## వృద్ధాశ్రమం సందర్శించిన ఐ ఎన్ టి యు సి నాయకులు

**భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని అమృత వర్షిని వృద్ధ ఆశ్రమమును శనివారం సాయంత్రం ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా అమృత వర్షిణి వృద్ధ ఆశ్రమం లోని వృద్ధులకు చలి దుప్పట్లు, చలి టోపీలు వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మదరబోయిన శ్రీనివాస్, కేటీకే1 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ భారత్ శ్రీనివాస్, నాయకులు రాకేష్ , చరణ్, సమ్మయ్య, నరేష్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు



## రెండున్నర దశాబ్దాల కృషికి పురస్కారం

**ప్రియదర్శిని విద్యా సంస్థలకు హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డు**

**అవార్డు అందుకున్న కాటేపల్లి నవీన్ బాబు**

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 13, ప్రభాత వార్త:**

దేశంలో విద్యా సంస్థలలో అత్యున్నత స్థాయికి చేరుకుని సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సంస్థలను గుర్తించి వాటికి అరుదైన గౌరవం ఇస్తున్న విద్యా శిక్షణా రంగ సంస్థ ఎట్ టెక్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 20242025 సంవత్సరానికి గాను హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డు ను ప్రియదర్శిని విద్యా సంస్థలకు ప్రకటించింది.. శనివారం హైదరాబాద్ హైటెక్స్ లో వైభవంగా జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబుకు అందించారు. తమ ఇరవై ఐదు సంవత్సరాల నిరంతర కృషికి, విద్యార్థిని విద్యార్థులను ఉన్నత విలువలతో తీర్చిదిద్దిన విధానాలకు దక్కిన గుర్తింపుగా తాము ఈ అవార్డును స్వీకరిస్తున్నామని నవీన్ బాబు హర్షాన్ని వ్యక్తం చేశారు..గత రెండున్నర దశాబ్దాలుగా సంస్థ అభ్యున్నతికి దోహదం చేసిన తమ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల అండతోనే ఈ రోజు ఈ పురస్కారం లభించిందని అన్నారు. తమ కళాశాల ఛైర్మన్ స్ఫూర్తితో మరింత అభివృద్ధి దిశగా పయనిస్తామని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ వి. రామారావు, నయీంపాషా, డైరక్టర్ శ్రీ రామినేని. చలపతిరావు, అకడమిక్ డైరెక్టర్ యం. శివకుమార్, వివిధ విభాగాల కీళ్ల, హెచ్.ఓ.డిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తమ సంస్థ సాధించిన మైలురాయి కి ఆనందం వ్యక్తం చేశారు.

## బాలోత్సవ్ వేడుకలో రేజోనెన్స్ విద్యార్థుల విజయ దుందుబి

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 13, ప్రభాత వార్త:**

ఖమ్మం జిల్లాలో బోడేపూడి విజ్ఞాన కేంద్రం బీవీకే ఆన్ ఎస్ పి క్యాంపు లో జిల్లా స్థాయి బాలోత్సవ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలు ఉపన్యాస పోటీ, వ్యాసరచన, డ్రాయింగ్, శాస్త్రీ యనృత్యం , జానపదనృత్యం, స్పెల్ బీ, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్ కథలు, ఫాన్సీ డ్రెస్ పోటీలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ పోటీలో ముఖ్యంగా విద్యార్థులు వివిధ జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, సామజిక సందేశాలు, పురాణ పాత్రలు వంటి వేశాదారనలతో ప్రదర్శించారు. ఆఫియ కు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ కరెస్పాండెంట్ నీలిమ అభినందించారు. ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## వార్డు సభ్యుని గెలుపుపై సంబురాలు

**అండగా నిలిచిన వార్డు ఓటర్లు శాలువాతో సన్మానం**

**నెల్లికుదురు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



మండల కేంద్రం నెల్లికుదురులో 12వార్డులు ఉండగా అన్ని వార్డుల గెలుపు ఓటములు ఒక్కెత్తయితే కేవలం 4వ వార్డులో బరిలో ఉన్న అతిపెద్ద బిఆర్ఎస్ నాయకునిగా చలమణిలో ఉన్న ఆయనకు బదులుగా ఆయన తరుపున నిలపెట్టిన అభ్యర్థిపై, మాములుగా ట్రాక్టర్ డ్రైవింగ్‌ను వృత్తిగా నమ్ముకుని జీవనం సాగిస్తున్న అతిచిన్న వయస్కుడు మాదాసు రవికి మధ్య జరిగిన పోటీలో అతిఖర్చుతో కూడిన ఆర్థిక ఒత్తిడి తట్టుకుని నువ్వానేనా అనే రీతిలో ఓటింగ్ కొనసాగింది. ఈ క్రమంలో పోటీలో గెలుపొందిన వార్డు సభ్యులు రవిని అండగా నిలిచిన ఓటర్లు గెలుపొందిన రవిదంపతులను అశీర్వదించి, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల వీరారెడ్డి, కస్తూరి సాయిలు, ఆకుల సోమయ్య, ఆకుల ఆజయ్, మద్ది రాములు, నల్ల రమేష్, సలుగు నాగరాజులతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## నైనాల జి.పి పాలక వర్గానికి సన్మానం

**నెల్లికుదురు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



మండలంలోని నైనాల గ్రామ నూతన సర్పంచిగా యాసం సంధ్య రమేష్, ఉప సర్పంచిగా పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, వార్డు సభ్యులుగా ఆకుల యాకన్న, గిరిశెట్టి అరుణ, శివార్ల ఏలేంద్ర, యాసం వెంకన్న, బొడ్డు విజయ్, ఆకుల వెంకటేష్, ఆకుల జ్యోతి, ఏర్పుల శృతి, నారబోయిన రమ గ్రామ పంచాయతీ పాలకవర్గం నూతనంగా ఎన్నికైన సందర్భంగా గ్రామ పెద్దలు వాసిరెడ్డి యాదగిరి రెడ్డి వాసిరెడ్డి సునీత దంపతులు సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో నైనాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, దండెంపల్లి వెంకటసాయిలు, బత్తిని అజయ్, శివార్ల కొమురయ్య, ఓర్సు సమ్మయ్య బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఏర్పుల వేణుకుమార్, ఏర్పుల బిక్షపతి, శివార్ల నగేష్, ఏర్పుల ఐలయ్య, ఏర్పుల సరేష్, ఆకుల యాకేష్, ఆకుల గణేష్, ఎండి అప్సర్ పాషా, ఎండి షాబోద్దిన్, ఎండి ఇమామ్, ఎండి యాకుబ్ నారబోయిన గుట్టయ్య, నారబోయిన వెంకన్న లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన జబర్దస్త్ కళాకారుడు

**ముత్తారం, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన నక్క రాజేశ్వరీ రాజయ్యను, 5వ వార్డు సభ్యురాలు మంథని రాజేశ్వరీ సమ్మయ్య, 8వ వార్డు సభ్యురాలు మెంత్రి దుర్గమ్మ నర్సయ్యలను జబర్దస్త్ కళాకారుడు మంథని శ్రీనివాస్ దంపతులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందనలు తెలియజేస్తూ శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని రమేష్, గ్రామస్తులున్నారు.

# గూడూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

గూడూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని నూతన సర్పంచ్ వాంకుడోతు సునితాకొమ్మాలునాయక్ అన్నారు. పట్టణంలోని సర్పంచ్ నివాసగృహంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమపై నమ్మకంతో తమకు అవకాశం కల్పించిన పట్టణ ఓటర్లందరికీ, తమ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీల నిర్వాహణ పనులను పకడ్బందిగా నిర్వహిస్తామన్నారు. తమ పాలకవర్గంలో ఉన్నవారంతా యువ నాయకత్వమేనని, విద్యావంతులు, మంచి ఆలోచన ఉన్నవారని, వారి సహకారంతో ముందుకు వెళతామన్నారు. పంచాయతి అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను పారదర్శంగా వినియోగిస్తామని, ఎట్టి పరిస్థితిలో నిధులను తప్పుదారి పట్టించబోమని అన్నారు. గ్రామాభివృద్ధి మాత్రమే తమ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా డిసిసి కార్యదర్శి కొమ్మాలునాయక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు పట్టణ వాసులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు తమ శక్తిమేరకు కృషి చేస్తామని, ఏ పదవి లేకముందే పట్టణంలో పలు సమస్యల పరిష్కారానికి తమ స్వంత డబ్బులు వెచ్చించి కృషి చేసామని, ఇప్పుడు సర్పంచ్‌గా భాధ్యతలు చేపట్టిన క్రమంలో అభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్, నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ చంటి స్వామి, వార్డు సభ్యులు సీరబోయిన కుమార్, ఇనుముల యాకాంబ్రం, పత్తెం వెంకన్న, ఊట్ల శిరీషలతో పాటు గోనె శోభన్‌బాబు, రాములు పాల్గొన్నారు.






## మళ్లీ గెలిచిన మాజీ సర్పంచ్‌లు

**గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**







ఈసారి పంచాయతి ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ సర్పంచ్‌లు పలువురు మళ్లీ విజయం సాధించి పదవులు చేపట్టారు. తాజా మాజీ సర్పంచ్‌లు, అంతకు ముందటి మాజీ సర్పంచ్‌లు కొన్ని గ్రామపంచాయతీల్లో మళ్లీ బరిలో నిలిచారు. మండలంలోని 41 గ్రామపంచాయతీలకు మొదటి విడతలో ఈనెల 11న పోలింగ్ జరిగి ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా కొన్ని చోట్ల బరిలో నిలిచిన మాజీ సర్పంచ్‌లు మళ్లీ విజయఢంకా మోగించారు. మండలంలోని ఏపూరు గ్రామపంచాయతి సర్పంచ్‌గా గత టర్మ్‌లో పని చేసిన వాంకుడోతు మౌనికదిలీప్‌నాయక్ మళ్లీ ఈసారి పోటీ చేసి 169 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎర్రకుంటతండ మాజీ సర్పంచ్ రాజశేఖర్ భార్య సరిత ఈ ఎన్నికల్లో పోటీ చేసి 44 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదేవిధంగా మట్టెవాడ గ్రామ సర్పంచ్‌గా 2013 నుండి 2018 వరకు సర్పంచ్‌గా కొనసాగిన రేగ సుజాత మళ్లీ ఈసారి పోటీ చేసి 50 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ పీఠం దక్కించుకున్నారు. ఇదే టర్మ్‌లో గాజులగట్టు సర్పంచ్‌గా చేసిన బోడ సుమిత్ర ఆ గ్రామపంచాయతి నుండి ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పడిన హరిచందుతండా నుండి పోటీ చేసి 55 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదేవిధంగా గతంలో దామరవంచ సర్పంచ్‌గా కొనసాగిన బానోతు శంకర్ భార్య సుజాత అదే గ్రామపంచాయతి నుండి విడివడి కొత్త పంచాయతిగా కొనసాగుతున్న సక్రుతండా సర్పంచ్‌గా పోటీ చేసి విజయం సాధించగా, మదనాపురం గ్రామ సర్పంచ్‌గా గతంలో ఆ గ్రామ సర్పంచ్‌గా పని చేసిన బోడ సక్రు భార్య పద్మ ఈసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. మండలంలోని దుబ్బగూడెం గ్రామ తాజా మాజీ సర్పంచ్ దారావత్ సరిత భర్త దారావత్ బాలాజి ఈ సారి సర్పంచ్ బరిలో నిలిచి విజయం సాధించాడు.

## బీబీనగర్ మండలంలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**30 గ్రామపంచాయతీల్లో ఓటింగ్ కు 256 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు.**

**77 మంది సర్పంచ్, 481 మంది వార్డు అభ్యర్థులు పోటీలో నిలిచారు**

**.బీబీనగర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



:బీబీనగర్ మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. శనివారం పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ అధికారులకు అవసరమైన ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 34 గ్రామపంచాయతీలలో నాలుగు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన 30 గ్రామపంచాయతీలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఇందుకోసం మొత్తం 256 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 40,996 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ అధికారులు సామగ్రిని సంబంధిత గ్రామపంచాయతీలకు తరలించి, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 77 మంది సర్పంచ్ అభ్యర్థులు, 481 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ

**మోతె డిసెంబర్ 13 ప్రభాత వార్త..**

మోతె మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ అన్నారు. శనివారం మండలం లోని సిరికొండ గ్రామంలోని పోలింగ్ కేంద్రం ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలు, ఆంక్షలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్రమబద్ధంగా వరుసలో నిలబడి ఓటు వేయాలని, ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామారావు, మోతె ఎస్సై అజయ్, ఎస్సై సైదులు, అర్మడ్ ఎస్సైలు అశోక్, సాయిరాం , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**ఎస్ ఎఫ్ ఐ**

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ మహాసభ శనివారం కర్రెం రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్, నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గాని రాష్ట్రం వ్యాప్తంగా యూనివర్సిటీ ల లో విద్యార్థి సంఘాల ఎలక్షన్స్ నిర్వహించాలని అన్నారు .అలాగే మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయంకి 1000 కోట్లు బడ్జెట్లో కేటాయించాలని, యూనివర్సిటీలో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు రెగ్యులర్ చేయాలని, విద్యార్థి సమస్యల గురించి ఇలా అనేక సమస్యలు, హాస్టలు, కాలేజీలు సమస్యల గురించి ఎస్ఎఫ్ఐ ముందుంటుందని అన్నారు. ప్రభుత్వం చేతుల్లో ప్రైవేటీకరణ ఉందా లేదా ప్రవేట్ కంపెనీల చేతుల్లో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. యూనివర్సిటీలు బాగుపడాలంటే ఉస్మానియాకి వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి కూడా 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విన్నవించారు. ఎస్ఎఫ్ఐ నాటి నుండి నేటి వరకు ఎలా ఉందో వివరించారు. విద్యార్థులు నైపుణ్య లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి , ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సమాజంలో పేద విద్యార్థుల కోసం న్యాయం కోసం ధర్మం కోసం పోరాడుతారని, యూనివర్సిటీ సమస్యల, ఇలా అనేక విద్య సమస్యలు ఆ సమస్యలను ఎలా నెరవేర్చాలి అనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు నవదీప్,, వినోద్, అశోక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ

**మోతె డిసెంబర్ 13 ప్రభాత వార్త..**

మోతె మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ అన్నారు. శనివారం మండలం లోని సిరికొండ గ్రామంలోని పోలింగ్ కేంద్రం ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలు, ఆంక్షలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్రమబద్ధంగా వరుసలో నిలబడి ఓటు వేయాలని, ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామారావు, మోతె ఎస్సై అజయ్, ఎస్సై సైదులు, అర్మడ్ ఎస్సైలు అశోక్, సాయిరాం , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## పోలింగ్ నిర్వహణ ప్రశాంతంగా జరగాలి

**-జిల్లా కలెక్టర్ సత్య శారద**

నల్లబెల్లి,డిసెంబర్ 13,ప్రభాతవార్త



నేడు జరిగే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ఇటు అధికారులు అటు ఓటర్లు సహకరించి దిగ్విజయంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శనివారం 29 గ్రామ పంచాయతీలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రితో పాటు రూట్ మ్యాప్‌కు సంబంధించిన విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించడంతోపాటు ఓటుని శాతాన్ని పెంచాలని ఆమె ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి గంటకు ఒకసారి ఓటింగ్ సరళితోపాటు పోలైన ఓట్ల శాతాన్ని నమోదు చేయాలన్నారు.పోలింగ్ అధికారులతో పాటు రిటర్నింగ్ అధికారలు ఎప్పటికప్పుడు ఓటర్ సరళిపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఎన్నికల ప్రత్యేక అధికారి,బాల మాయాదేవి, స్థానిక తాసిల్దార్ ముప్పు కృష్ణ ఎంపీడీవో శుభ నివాస్, మండల విద్యాధికారి అనురాధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండో దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో నేడు జరగనున్న రెండో విడత పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికలు శాంతియు తంగా, నిష్పక్ష పాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, పలిమెల మండలాల పరిధిలో సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడిందన్నారు. ఎన్నికల సందర్భంగా భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 163 (నిషేధాజ్ఞలు) అమలులో ఉన్నాయని ఎస్పీ స్పష్టం చేశారు.

**-బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం..**

పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు నిషేధం అభ్యర్థులు పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని, అక్రమ మద్యం, రవాణా, నిల్వ, విక్రయాలు, అలాగే డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీవాచ్చరించారు. ఎన్నికలలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, లేదా సోషల్ మీడియాలో తప్పుడు, విద్వేషపూరిత ప్రచారాలు నిర్వహించినా అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, సంబరాలు పూర్తిగా నిషేధించబడ్డాయని స్పష్టం చేస్తూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలిపారు. ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కోరారు.

# సజావుగా రెండవ విడత ఎన్నికకు ఏర్పాట్లుసిద్ధం

**- బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



నేడు (ఆదివారం) రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల మండలాల్లో ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధంచేసినట్లు, అదేవిధంగా ఎన్నికల సిబ్బంది బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా రెండవ విడత ఎన్నికలు జరిగే జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల మండలాల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో జరుగుతున్న మెటీరియల్ పంపిణీ ప్రక్రియను పరిశీలించి సరిగ్గా నిర్వహించాలని సూచించారు. ఈసందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.తాగునీటి వసతి, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులను పరిశీలించారు.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరాతీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్‌లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు, మైక్రో అబ్జర్వర్‌లకి కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్, మండల స్పెషల్ అధికారి, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ లక్ష్యం

**-జిల్లా ఎస్పి శభరీష్**

మహబూబాబాద్ ప్రభాతవార్త,ప్రతినిధి:



నేడు జిల్లాలో నిర్వహించనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు. రెండవ విడత ఎన్నికల కోసం ఐదుగురు డిఎస్పిలు, 17సీఐలు, 50ఎస్సైలు మొత్తం 1200మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షున్నంగా పర్యవేక్షించేలా పోలీస్ బలగాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్‌కేంద్రాలను క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా వర్గీకరించి పరిస్థితిని బట్టి అధనపు పోలీస్ బలగాలను మోహరించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి స్పష్టం చేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

బచ్చన్నపేట, డిసెంబరు 13 ప్రభాతవార్త :



రెండోవిడత పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగే విధంగా ఎన్నికల సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. శనివారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యక్రమంలో ఆర్వో, జోనల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ఎన్నికల నిర్వహణా సమీక్ష సమావేశంలో అవగాహన కల్పించారు. మండలంలోని 26 గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తొందరగా వెళ్లి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిగే విధంగా పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డిసిపి రాజమహేంద్రనాయక్, ఎసిపి పండరి చేతన్ నితిన్, ఎంపిడివో మమతబాయి, తహసీల్దారు రామనుజచారి, ఎంఈవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

**-ఎన్నికల ప్రశాంతత కోసం సహకరించాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-సామాగ్రి తరలింపు ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్**

**-ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది..**

చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చిట్యాల మండలాన్ని ఎన్నికల అధికారులు రెండవ దశలో చేర్చారు. ఈ మేరకు ఆదివారం ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల నిర్వహణ కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పోలింగ్ పర్సనల్స్ ప్రక్రియను ఏర్పాటు చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కూలింగ్ పర్సనల్స్ ప్రక్రియను పర్యవేక్షి ంచారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలంలో మొత్తం 30698 మంది ఓటర్లు ఉండగా అందులో 14978 మంది పురుషులు, 15818 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇద్దరు ట్రాంజెండర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మండలంలో ని ఏలేటి రామయ్య పల్లి, చైన్ పాక, ముచినిపర్తి, బావు సింగ్ పల్లి , పాశి గడ్డ తండా గ్రామాల సర్పంచులు ఏకగ్రీవం అయ్యారు. అలాగే 218 వార్డు సభ్యులకు గాను 52 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం అయినట్లు అధికారులు పేర్కొన్నారు. మిగతా 21 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 21 గ్రామపంచాయతీలలో 76 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. 166 వార్డు సభ్యులకు గాను 457 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఆదివారం జరిగే ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేసినట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలింగ్ స్టేషన్ లలో వసతులు కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం 188 మంది పి ఓ, ఓపీవోలను నియమించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి శ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ ఇమామ్ బాబాషిక్, ఎంఈఓ రఘుపతి, ఎంపీఓ, రామకృష్ణ. పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

